
నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 07, జూన్ 2025 16 పేజీలు







# దయ్యాలు, కొరివి దయ్యాలను.. తరిమికొట్టాల్సిందే

## సిఎం రేవంత్‌రెడ్డి

- బంగారు తెలంగాణ ముసుగులో బొందల గడ్డగా మారిన తెలంగాణ
- పదేళ్లు దోచుకుని రాష్ట్రాన్ని రావణాకాష్టంగా మార్చారు
- ఫీమ్ హౌస్‌కు రోడ్డు వేసుకోవడానికే నక్కజిత్తు
- ఇండ్లు కూల్చి వాసాలమర్రిని స్మశానం చేశారు
- యాదగిరిగుట్ట వద్ద అపచార్యానికి భారీ మూల్యం చెల్లించుకున్నా బుద్ధి మారలేదు
- చేసిన పాపాలు ఎక్కడికి పోవు.. నీ వెంటనే నీడలా వస్తాయి
- రైతులపై విషం చిమ్ముతున్న బిజెపి, బిఆర్ఎస్ నేతలు
- నన్ను ఇబ్బంది పెట్టి జైల్లో పెట్టారు
- వారిని పడగొడతానని చెప్పారు.. పట్టుబట్టా, పనిపట్టా..
- పడగొట్టి ఆ కుర్చీలో కూర్చున్నా
- జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకున్నా
- ఇక మీ లక్ష్యాన్నే నెరవేర్చుతా
- పదేళ్లు ఆశీర్వదిస్తే ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మార్చుతా : సిఎం రేవంత్‌రెడ్డి

**భువనగిరి/తుర్కపల్లి, జూన్ 6 ప్రభాతవార్త**
యాదగిరిగుట్ట వద్ద చేసిన అపచారానికి భారీ మూల్యం చెల్లించుకున్నా బుద్ది మారడం లేదని, చేసిన పాపాలు ఎక్కడికి పోవన్న, అవి నీ వెంటనే నీడలా వస్తాయని బిఆర్ఎస్ నేతలను ఉద్దేశించి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఘాటైన విమర్శలు చేశారు. శుక్రవారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రిలో రూ.1500 కోట్ల తో మంజూరు అయిన అభివృద్ధి పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. అనంతరం ఆక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.









# సన్న ధాన్యానికి.. అందని బోనస్

- బోనస్ కోసం రైతన్న ఎదురుచూపులు
- జిల్లాలో పూర్తయిన ధాన్యం కొనుగోళ్లు
- యాసంగిలో 3.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- ప్రారంభమవుతున్న వానాకాలం వ్యవసాయ పనులు
- రైతు భరోసా పెట్టుబడి సాయం కోసం ఎదురుచూపులు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**
యాసంగిలో రాష్ట్ర వ్యాప్తంగా రికార్డ్ స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరిగాయి. ఊహించిన దానికంటే ఎక్కువ పంట దిగుబడి రావడంతో అందుకు అనుగుణంగా ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేశారు. రాష్ట్రంలో 70.13 లక్షల టన్నులకు గాను 71.39 లక్షల టన్నుల ధాన్యం సేకరించారు. బోనస్ కోసం రైతాంగం ఎదురుచూస్తుంది. రాష్ట్ర ప్రభుత్వము క్వింటాకు 500 రూపాయలు బోనస్ రైతుల



# సిఎం సభ సక్సెస్

- ఆలేరు నియోజకవర్గంను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతాం
- బీర్ల అయిలయ్యను ప్రశంసలతో ముంచెత్తిన నేతలు
- భారీ సంఖ్యలో తరలి వచ్చిన ప్రజానీకం
- బీర్ల ప్రసంగంపై కితాబిచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు
- నియోజకవర్గ అభివృద్ధికి నిధుల వర్షం

**భువనగిరి/తుర్కపల్లి, జూన్ 6 ప్రభాతవార్త**
యాదాద్రి భువనగిరి జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయడానికి వచ్చిన సిఎం ఎ.రేవంత్‌రెడ్డి పర్యటన, సభను సక్సెస్ చేయడానికి

# దయ్యాలు, కొరవి దయ్యాలను తరిమికొట్టాల్సిందే

**(మొదటి పేజీ తరువాయి..)**

తమ పార్టీలో దయ్యాలు చేరాయని, ఆ పార్టీ నాయకురాలే చెప్పినా జవాబు ఇవ్వలేక దయ్యాల నేత ఫామ్ హౌస్‌లో నిద్ర పోతున్నాడని ఆయన ఆరోపించారు. నన్ను ఇబ్బంది పెట్టి జైలులో పెట్టిన వారిని పడగొడతానని చెప్పా. పట్టుబట్టా.. పనిపట్టా.. పడగొట్టి ఆ కుర్చీలో కూర్చునాన్నని, తన జీవిత లక్ష్యం నెరవేరిందని, ఇక మీ లక్ష్యాలను నెరవేర్చుతానని భావోద్వేగాల నడుమ సిఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రసంగం చర్చనీయాశంగా మారింది. పదేళ్లు ఆశీర్వదిస్తే ఖిలియన్ డాలర్ ఎకనామీగా తెలంగాణ రాష్ట్రాన్ని మార్చుతానని, భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచానికి గొప్ప నగరంగా అందిస్తానన్నారు. నోటీసులు ఇస్తేనే ఆగమాగమౌతున్నామని, నెలల కొద్ది జైలులో ఉంటే తామేమి అనుకోవాలని బిఆర్ఎస్ నేతలను ఉద్దేశించి ఘాటైన వాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ కాదని, విఆర్ఎస్, దయ్యాల రాష్ట్ర సమితిని పొలిమెర దాటే వరకు తరమి కొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పదేళ్లు దోచుకున్న బిఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చారని, రాష్ట్రాన్ని దివాలా తీసి ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో వేతనాలు చెల్లించిన వారు తనను ప్రశ్నిస్తారనా అంటూ వ్యగ్యాస్త్రాలను సంధించారు. దయ్యాలను పొలిమెరలు తరమికొట్టాల్సిందేనని, కొరిమి దయ్యాలను తరమికొట్టే బాధ్యత నేనే తీసుకుంటానని కార్యకర్తలకు నూతన ఉత్సాహం నింపేలా



ఉద్దేగభరింతంగా చేసిన ప్రసంగం కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని పెంపొందించింది. రాహుల్‌గాంధీ లక్ష్యాన్ని నెరవేర్చడమే తన లక్ష్యమని, నిధులు ఇచ్చే వారికి, నీళ్లు తెచ్చేది తెలవదా అంటూ బిఆర్ఎస్ నేతలపై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు చైతన్యవంతులని, రజాకార్ల గుండెల్లో నిద్ర పోయేంత వరకు తుపాకీ తూటాలను లెక్కచేయలేదన్నారు. ఇంతటి చైతన్యం కలిగిన ఈ ప్రాంత ప్రజలు ప్రాజెక్టులను అడ్డుకోవడానికి కాళ్లల్లో కట్టె పెట్టి గెలికితే చూస్తూ ఊరుకోబోరని ఆయన హెచ్చరించారు. ఎవ్వరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజాబలంతో తొక్కుకుంటూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి తీరుతామన్నారు. ఆలేరు నియోజవకర్గంను అన్ని రకాలుగా తీర్చిదిద్దడం కోసం స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు. టిటిడి తరహాలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహస్వామి పుణ్యక్షేత్రాన్ని వైటిడిగా తీర్చిదిద్దడం జరగుతందున్నారు. ఏళ్ల తరబడి నుంచి ఎదురు చూస్తున్న సాగునీటి కళను నెరవేచ్చడం కోసం బీర్ల అయిలయ్య కోరిక మేరకు గందమల్ల రిజర్వాయర్‌కు సుమారుగా రూ.600 కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. దేశంలోని బిజెపి గంగా, యమున, సభర్వతి నదులను ప్రక్షాళన చేస్తుంటే తెలంగాణ ప్రాంత సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మూసీ నదిని అభివృద్ధి చేస్తుంటే జీర్ణించుకోలేని బిజెపి, బిఆర్ఎస్ నేతలు విషం చిమ్ముతున్నారన్నారు. సమావేశంలో భారీ నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్డు భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డిప్యూటీ సిఎం దామోదర రాజ నర్సింహా, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రెవిన్యూ శాఖా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి సీతక్క, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీలు తీన్మార్ మల్లన్న, నెలికంటి సత్యం, శంకర్ నాయక్, భువనగిరి, తుంగతుర్తి, నకిరేకల్, మునుగోడు ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మందుల సామ్యేల్, వేముల వీరేశం, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, రాచకొండ సిపి సుదీర్‌బాబు, జిల్లా కలెక్టర్ ఎం.హన్మంతరావు, డిసిపి ఆకాంక్ష యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నధాన్యానికి అందని బోనస్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చింది. సన్న ధాన్యం కొనుగోలుకు సంబంధించి పైకము రైతుల ఖాతాల్లో ప్రభుత్వము జమ చేసింది. కానీ సన్నధాన్యానికి మాత్రం బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేయలేదు. నెల రోజులుగా రైతులు బోనస్ కోసం ఎదురు చూస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు 486 గ్రామాలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 336 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా అందులో 75 సన్న రకం ధాన్యం కొనుగోలుకు కేంద్రాలను ఏర్పాటు చేశారు. యుద్ధ ప్రాతి పదికపై కొనుగోలు చేశారు. ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సివిల్ సప్లై, రెవిన్యూ అధికారులు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తూ ధాన్యాన్ని తొందరగా కొనుగోలు చేయించి మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకున్నారు. జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తయింది. 3.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. బోనస్ మాత్రం ఖాతాల్లో జమ కాలేదని రైతులంటున్నారు. ప్రభుత్వము సన్న రకం ధాన్యానికి చెల్లించాల్సిన బోనస్ పెండింగ్లో పెట్టింది. రైతులు రెండు మాసాలుగా ఎదురు చూస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 25.17 కోట్ల రూపాయల బోనస్ పెండింగ్ లో ఉంది. గతంలో కూడా బోనస్ చెల్లింపులో ఆలస్యం చేసిన ప్రభుత్వం ఈ యాసంగిలో కూడా జాప్యం చేస్తుంది. ప్రభుత్వము నిధులు విడుదల చేయకపోవడంతో బోనస్ చెల్లించలేకపోయామని సంబంధిత శాఖ అధికారులు అంటున్నారు. జిల్లాలో 3.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వము సేకరించింది. ఇందులో రైతుల నుండి 50 వేల పైచిలుకు మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. బోనస్ మాత్రం రైతుల ఖాతాల్లో జమ కాలేదు. వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభించారు. ఈనెల 8న మృగశిర కార్తె ప్రవేశిస్తుంది. ఆ తర్వాత వ్యవసాయ పనులు మరింత వేగవంతం కానున్నాయి. ఈ క్రమంలో బోనస్ చెల్లిస్తే వానాకాలం వ్యవసా యం పెట్టుబడులకు ఉపయోగపడ తాయని రైతులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో ఈ యాసంగిలో 3.66 లక్షల మంది రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ కాలేదు. రాష్ట్రంలో 1110.19 కోట్లు రూపాయలు బోనస్ రైతులకు సన్న రకం ధాన్యానికి చెల్లించాల్సి ఉంది. ఇది ఇలా ఉండగా వానాకాలం వ్యవసాయ పనులు గ్రామాల్లో ప్రారంభమయ్యా యి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా పెట్టుబడి సాయం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామాలు, నల్లగొండ జిల్లాలో 868 గ్రామాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో రైతులు రైతు భరోసా సాయం కోసం ఎదురుచూస్తున్నారు. యాసంగి లో కూడా పూర్తిస్థాయిలో పెట్టుబడి సాయం అందించలేదు. వానాకాలంలోనైనా పూర్తిస్థాయి పెట్టుబడి సాయం సకాలంలో ఖాతాల్లో జమ చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు. గత ఏ సంఖ్యలో పెండింగ్ పడిన పెట్టుబడి సాయం కూడా ఈ వానాకాలంతో పాటు కలిపి ఖాతాలో జమ చేయాలని రైతులకు కోరుతున్నారు. సూర్యాపేట జిల్లాలో యాసంగి రైతు భరోసా కు సంబంధించి మొత్తం జిల్లా వ్యాప్తంగా 2,81,579 మంది రైతులు ఉన్నారు. 2,44,423 మంది రైతులు రైతు భరోసా పొందారు. రూ. 227.44 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. 37వేల 156 మంది రైతులు పెట్టుబడి సాయం పొందలేదు. రైతులకు అందాల్సిన డబ్బులు రూ.108.06 కోట్లు. యాసంగి సీజన్లో రైతు భరోసా పొందని రైతులు 37వేల పైచిలుకు ఉన్నారు. వీరందరికీ యాసంగి తోపాటు వానాకాలం పెట్టుబడి సాయం కూడా ఖాతాల్లో జమ కావలసి ఉంటుంది. రైతులు కొంతకాలంగా పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభించేందుకుగాను విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసుకుంటున్నారు. యంత్రాల సహాయంతో దుక్కులు దున్నుతున్నారు. కొందరు రైతులు నీటి సౌకర్యం లేక వ్యవసాయ బావులు తవ్విస్తున్నారు. బోర్లు నిర్మిస్తున్నారు. వీటినిర్మాణానికి వేల రూపాయలు ఖర్చు వస్తుంది. ప్రభుత్వము వెంటనే రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని అందించాలని రైతులు కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి 6000 రూపాయలు రైతు భరోసా కింద ఖాతాల్లో జమ చేయాలి. గడిచిన యాసంగి లో జనవరి 26 నుంచి పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేయడం ప్రారంభించారు. వానాకాలం సీజన్ ప్రారంభమైనందున వెంటనే పెట్టుబడి సాయాన్ని ఖాతాల్లో జమ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని రైతులు కోరుతున్నారు. ఎకరం, రెండు ఎకరాలు, 5 ఎకరాల లోపు భూములు కలిగిన వారికి పెట్టుబడి సాయం అందిస్తున్నారు. ఇబ్బందుల్లో ఉన్నందున వెంటనే రైతు భరోసా పెట్టుబడి సాయం మంజూరు చేసి ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించాలని రైతులు కోరుతున్నారు. సొంతంగా పెట్టుబడి పెట్టాలంటే సన్న చిన్నకారు రైతులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. పెట్టుబడి సాయం అందజేస్తే కొంతమేరకు ఉపశమనం కలుగుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా పెట్టుబడి సాయం అందని రైతులు వేల సంఖ్యలో ఉన్నారు. వారంతా ఎదురుచూస్తున్నారు. బకాయి పడ్డ బోనస్ వెంటనే మంజూరు చేయాలని పెట్టుబడి సాయాన్ని ఖాతాల్లో జమ చేయాలని రైతులు కోరుతున్నారు.

# సిఎం సభ సక్సెస్

**(మొదటి పేజీ తరువాయి..)**

భారీ ఎత్తున జన సమీకరణ జరిగింది. జిల్లాలోని తుర్కపల్లి మండలం తిరుమలాపురం గ్రామంలో రూ.కోట్ల అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయడం కోసం సిఎం రేవంత్‌రెడ్డితో పాటు క్యాబినెట్‌లోని కీలక మంత్రులు హాజరు అయ్యారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు సహకరిస్తున్న సిఎం, మంత్రుల సహకారంతో పాటు నియోజకవర్గంలోని పెండింగ్ సమస్యలను సభా దృష్టికి తీసుకెళేందుకు ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఉద్వేగపూర్వకంగా చేసిన ప్రసంగం అటు నేతలను, ఇటు కార్యకర్తలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నంను నెరవేర్చిన సిఎం రేవంత్‌రెడ్డితో పాటు అందుకు సహకరించిన మంత్రుల రుణాన్ని ఆలేరు ప్రాంత ప్రజలు ఎన్నడూ మర్చిపోలేరన్నారు. జీవితంలో తన జన్మ ధన్యమైందని వేడుకోవడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నయా జోష్ పెంచడంతో పాటు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. యాదగిరిగుట్ట మెడికల్ కళాశాలతో పాటు విద్యా వ్యవస్థను యూనివర్సిటీ స్థాయిలో తీర్చిదిద్దడం జరుగుతుందని సిఎం బరోసా కల్పించారు. వెనుకబడిన ఆలేరు నియొజకవర్గంను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేయడం కోసం, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కోరిన కోరికలు త్వరలోనే పరిష్కరించబడుతాయని సిఎంతో పాటు మంత్రులు కితాబు ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి రుణాల చెక్కులతో పాటు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రొసిడింగ్స్, కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఉహించిన రీతిలో జన సమీకరణ జరిగి నేతల చేత శభాష్ అనిపించుకోవడంతో కాంగ్రెష్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నిండింది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలోపు ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లేందుకు పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.హన్మంతరావు, సంయుక్త కలెక్టర్లు డి.వీరారెడ్డి, భాస్కర్‌రావు, డిసిపి ఆకాంక్ష యాదవ్, ఆర్డిఓ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం**

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైం, జూన్ 6 – ప్రభాతవార్త:**

బక్రీద్ పండుగ సందర్భంగా కులమతాలకు అతీతంగా సోదర భావంతో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో పండుగ వేడుకలను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకొనే బక్రీద్ పర్వదినం కోసం పోలీస్ అధికారులు అన్ని భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. మున్సిపల్, వెటర్నరీ, విద్యుత్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, అసౌకర్యం కలగకుండా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులకు సహకరించాలని తెలిపారు. ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక ప్రార్థన కార్యక్రమాల సమయాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఇప్పటికే ప్రధాన కూడళ్ళలో పోలీస్ పికెట్లు, పోలీసుల పర్యవేక్షణ, నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా పరిధిలో పశువుల అక్రమ రవాణా నివారించడానికి, చట్ట విరుద్ధ చర్యల కట్టడికి ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. పాడి ఆవులను, లేగ దూడలను క్రయవిక్రయాలు జరపరాదని పేర్కొన్నారు. ప్రధానంగా నిబంధనలకు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకోరావద్దని, చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మత సామరస్యానికి భంగం కలిగించే దురుద్దేశంతో విచక్షణ మరచి జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ప్రజలేవరూ నమ్మవద్దని అన్నారు. ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్, తదితర సామజిక మాద్యమాల పోస్టులను పర్యవేక్షించేందుకు పోలీస్ సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ఐటి టెక్నికల్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు.

## విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి:

టాస్క్ ఫోర్స్ అధికారి శ్రీలక్ష్మి



**హాలియా, ప్రభాతవార్త, జూన్ 6:** విత్తన డీలర్స్ విత్తనాలను ఎమ్మార్పీ ధరలకు మాత్రమే విక్రయించాలని టాస్క్ ఫోర్స్ అధికారి శ్రీలక్ష్మి తెలిపారు. శుక్రవారం అనుమల మండలంలోని పలు విత్తన డీలర్స్ షాప్లలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తన షాపులలోని విత్తన స్టాకు, స్టాకు రిజిస్టర్, బిల్ బుక్స్, ఇన్వాయిస్, లైసెన్స్, స్టాక్ బోర్డు, ధరల పట్టిలు మొదలైన అంశాలపై తనిఖీలు నిర్వహించి వాటిని సక్రమంగా మెయింటైన్ చేయాలని సూచించారు. విత్తనాలను ఎమ్మార్పీ ధరల కే విక్రయించాలని లేనట్లయితే వారిపై విత్తన యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట మండల వ్యవసాయ అధికారి సరిత, వ్యవసాయ సిబ్బంది, విత్తన డీలర్లు తదితరులు ఉన్నారు.

## అవసరం మేరకు ఎరువులను వాడాలి

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 6:*



నేలను పరీక్ష చేయించుకుని దానికి అనుగుణంగానే అవసరం మేరకు ఎరువులు వాడాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ రమ్య, స్వాతిలు తెలిపారు. శుక్రవారం అనుముల మండలం హజారి గూడెం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ పాలిటెక్నిక్ కంప సాగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బృందం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించాలని, అవసరం మేరకు రసాయలను వినియోగం ద్వారా నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడవచ్చని రసీదులను భద్రపరిచి కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందవచ్చని అవగాహన కల్పించారు. నాణ్యమైన విత్తనాలను వాడాలని ఆరుతడి పంటలు వేసుకోవాలని వేప గింజల కాషాయం తయారీ వాడకం గురించి వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సరిత, ఉద్యానవనాధికారి మురళి, వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్, లిఖిత్, సుజాత, మధుసూదన్, రైతులు, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ పద్ధతి శిక్షణతోనే విద్యార్థులకు భవిష్యత్తు

*పెద్దవూర జూన్ 6 ప్రభాతవార్త*

శాస్త్రీయ పద్ధతి శిక్షణతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా 12 లక్షల 78వేల బడ్జెట్ తో సైన్స్ ల్యాబ్ నిర్మాణ ప్రారంభోత్సవం చేశారు. బడిబాటలో భాగంగా బడిబాట కార్యక్రమాలను కరపత్రాలను ప్రారంభించి విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని అత్యధిక సంఖ్యలో విద్యార్థులు చేరాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంచి ఫలితాలు సాధించినందుకు అభినందనలు తెలియజేశారు. స్కూల్ ఫస్ట్ సెకండ్ వచ్చిన విద్యార్థులను సన్మానించినారు. ఈ కార్యక్రమంలో రైతు సహకార సంఘం మాజీ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పబ్బు గిరి, కాంట్రాక్టర్ ఉపేందర్ రెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఊరె వెంకన్న, కిలారి మురళి, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు తరి రాము ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే విద్యార్ధుల కు ఉజ్వల భవిష్యత్

ఏంఈవో సైదానాయక్



**హుజూర్‌నగర్ రూరల్,జూన్6,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యలభిస్తుందని బూరుగడ్డ ఏంఈవో సైదానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని బూరుగడ్డ,మాచవరం,కరక్కాయలగూడం గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్డులకోసం విద్యాశాఖ అందిస్తున్న సౌకర్యాలు గురించి గ్రామాల్లోని విద్యార్థుల తల్లిదండ్రులకు,గ్ గామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా ఏంఈవో సైదానాయక్ మాట్లాడుతూ బూరుగడ్డ లోని పాఠశాలలో అడ్వాన్స్డ్ కంప్యూటర్ ల్యాబ్ లో అర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ పై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.గ్రామీణ విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పోటీ విద్యా వ్యవస్థలో ఇప్పటినించే విద్యార్థులను ముందుంచేందుకు కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థులకు ఆంగ్లంలో బోధన,నోట్‌బుక్స్,టెక్స్ బుక్స్,మెరిట్ స్కాలర్షిప్‌లు, యూనిఫామ్, పౌష్టికఆహారం, కార్పొరేట్ స్థాయి కి మించిన విద్య ,సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా లభిస్తున్నాయన్నారు.విద్యార్థుల మానసిక వికాసానికి సమ్మర్ క్యాంపుల ద్వారా ఆర్ట్స్,కల్చరల్,క్రాఫ్ట్,ఆంగ్లబాష పై పట్టుకోసం శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.ఆధునిక కాలంలో విలువలతో కూడిన విద్య ప్రభుత్వ పాఠశాలతోనే సాధ్యం అని విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తించి గవర్నమెంట్ స్కూల్ లో చేర్పిస్తున్నారని తెలిపారు. బడిబాట కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు నలబోలు శ్రీనివాసరెడ్డి ,చేపూరి నర్సింహారావు, బొల్లం వెంకటేశ్వర్లు,పద్మ ,టీచర్లు ,తల్లిదండ్రులు ,గ్రామస్తులు పాల్గొన్నారు .

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

చిట్యాల తహసీల్దార్ జి. క్రిష్ణ



**చిట్యాల రూరల్, జూన్ 06, ప్రభాతవార్త :** భూ సమస్యలు పరిష్కరించుకునే విధంగా రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని, గ్రామాల్లోని వారు సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల తహసీల్దార్ జి. క్రిష్ణ పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి, తాళ్లవెల్లంల గ్రామాల్లో శుక్రవారం తహసీల్దార్ జి. క్రిష్ణ, నాయబ్ తహసీల్దార్ విజయ ఆధ్వర్యంలో నాలుగో రోజు రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ గ్రామాలలో భూసమస్యలున్న రైతులు, యాజమానులు, హక్కుదారులు రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు అందజేశారు. సాదాబైనామ, రెవెన్యూ రికార్డుల్లో భూమి తమ పేరిట నమోదు కాలేదని, ఉన్న భూమి విస్తీర్ణంలో తక్కువగా నమోదైనదని, పేర్లు మార్పిడి కాలేదని వీటితో పాటు పలు సమస్యలపై తాళ్లవెల్లంలలో 120, చిన్నకాపర్తిలో 133 దరఖాస్తులు అందజేయగా వాటికి అధికారులు రశీదులు ఇచ్చారు. తాళ్ళవెల్లంల గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 293లోని 150 ఎకరాల భూమి ఉండగా 60 మందికి ఈ భూమిని పేదలకు ప్రభుత్వం కేటాయించి పట్టాలను ఇచ్చింది. కాని వారికి హద్దులు నిర్ణయించకపోవటంతో తమకు పట్టాలిచ్చిన భూములకు హద్దులు నిర్ణయించి ఇవ్వాలని బీజేపీ నాయకుడు చికిలంమెట్ల అశోక్ ఆధ్వర్యంలో మూకుమ్మడిగా పేదలు రెవెన్యూ సదస్సులో నాయబ్ తహసీల్దార్ విజయకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాలలో సర్వేయర్ రజనీకాంత్, ఆర్ఐలు అమర్నాథ్ రెడ్డి, జానీ షరీఫ్, సీనియర్ అసిస్టెంట్ శశిధర్, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది కృష్ణవేణి, దయాకర్, రమేష్, హరిప్రీత్ రెడ్డి, విజయ్, ఫరీద్, నదీమ్, రైతులు, భూయజమానులు, రైతులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## విద్యుత్ ఘాతంతో కోడె మృతి

*పెద్దవూర జూన్ 6 ప్రభాతవార్త*



విద్యుత్ ఘాతంతో కోడె మృతి చెందిన సంఘటన మండలంలోని బట్టుగూడం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బట్టుగూడెం గ్రామానికి చెందిన చెన్ను సైదిరెడ్డికి చెందిన కోడెలు,ఆవులు మేత మేయడానికి పొలానికి వెళ్లగా అందులోని ఒక కోడె ట్రాన్స్ఫార్మర్ దగ్గరలో మేస్తుండగా విద్యుత్ వైరు కోడెకు తగలడంతో విద్యుత్ ఘాతంతా అక్కడికక్కడే మృతి చెందింది. కోడె విలువ సుమారు 80000 ఉంటుందని తమను ప్రభుత్వం ఆదుకోవాలని భాదిత రైతు పేర్కొన్నాడు.

## విద్యుత్ షాక్ తో ప్రైవేట్ ఉద్యోగి మృతి

*నిడమనూరు ప్రభాతవార్త జూన్ 06:*



విద్యుత్ స్తంభం ఎక్కిన ప్రైవేట్ ఉద్యోగి ప్రమాదవశాత్తు షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన నల్గొండ జిల్లా నిడమనూరు మండలం ముప్పారం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం త్రిపురారం మండలం అంజేనపల్లి గ్రామానికి చెందిన కుర్ర నందు అనే వ్యక్తి ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో ప్రైవేట్ ఉద్యోగా పనిచేస్తున్నాడు. అయితే ముప్పారం గ్రామంలో విద్యుత్ అంతరం ఏర్పడడంతో చందు గ్రామాల్లోని కరెంటు స్తంభం పైకి ఎక్కి మరమ్మతులు చేస్తున్న గా ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరా కావడంతో విద్యుత్ షా గురై స్థంభం పైనుంచి కింద పడ్డాడు. దీంతో నందు అక్కడికక్కడే మృతి చెందాడు. విద్యుత్ అధికారులు నిరక్ష ్యం కారణంగానే చందు మృత్చుందనని కుటుంబ సభ్యులు బంధువులు ఆందోళన దిగారు. ట్రాన్స్కో అధికారులు స్పందించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో బంధువులు ఆందోళన విరమించారు. మృతుని తండ్రి శ్రీను ఇచ్చిన ప్రియమైన మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న నిడమనూరు ఎస్సై ఉప్పు సురేష్ తెలిపారు.

## ఇష్టానుసారం పశువులు వదిలితే చర్యలు తప్పవు

*అనంతగిరి జూన్ 06 ప్రభాత వార్త:*



ఇష్టానుసారంగా పశువులను వదులుతున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ ఓ ప్రకటన ద్వారా హెచ్చరించారు.పశువులను విచ్చలవిడిగా వదిలి వేయుట కారణంగా ప్రజలు,వాహనముల రాకపోకలకు తీవ్ర అవరోధం కలుగుతున్న దృష్ట్యా,పశువుల యాజమానులు తమకు సంబందించిన పశువులను కాపల దారులు లేకుండా రోడ్లపై,వ్యవసాయ పొలాల్లో వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయనీ అన్నారు. వర్షాలు గాలి దుమ్ముల వల్ల విద్యుత్ స్తంభాలు పంట పొలాలపై తెగిపడి పశువులు మృతి చెందే అవకాశం ఉందని ఈమేరకు యజమానులు మేత మేపేందుకు కాపురుల సంరక్షకులలోనే ఉంచాలని సూచించారు. పశువుల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగితే పశువుల యజమానులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## చొప్పదండి లో ఘనంగా బడిబాట

*చొప్పదండి ప్రభాతవార్త,*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమం లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలబాలురు చొప్పదండి లో బడిబాట ఘనంగా నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యా యులతో ర్యాలీ నిర్వహించడం జరిగినది.

# అనంతగిరిలో నాల్గవ రోజు కొనసాగుతున్న భూ భారతి రెవిన్యూ సదస్సులు

అనంతగిరి జూన్ 06 ప్రభాత వార్త:

భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు శుక్రవారం ప్రశాంతమైన వాతావరణంలో నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ సదస్సుల్లో భూ సమస్యలతో బాధపడుతున్న రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం భారీ సంఖ్యలో దరఖాస్తులు సమర్పిస్తున్నారు. ప్రభుత్వం ప్రకారం, ధరణి వ్యవస్థకు, భూభారతి చట్టానికి గణనీయమైన తేడా ఉందని, ఇది గ్రామీణ ప్రాంతాల్లో చోటుచేసుకున్న భూ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరిస్తుందని చెబుతోంది. శుక్రవారం మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, తహాశీల్దార్ హిమబిందు తో



కలిసి దరఖాస్తు ప్రక్రియను పరిశీలించి మాట్లాడారు భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నెల 16 వరకు మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. తహసిల్దార్ హిమబిందు మాట్లాడుతూ నేటి వరకు లక్కవరం 13, పాలవరం 154, యసంతాపురం 38, చనుపల్లి 50 మొత్తం కలిపి 255 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. రైతులు భూ భారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ తహాశీల్దార్ శ్రీధర్, ఆర్ ఐ వెంకట నగేష్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.




## మండలంలో బడిబాట

నడిగూడెం, జూన్ 6, ప్రభాతవార్త:

మండలంలో వివిధ గ్రామాలలో శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయాలలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని కోరారు. నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. సర్కారు బడుల్లో కూడా మంచి సౌకర్యాలు కల్పించి విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఉపేందర్ రావు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పద్మావతి, కరుణ, ఉపేందర్, నాగేశ్వరరావు, కరివిరాల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి, తెల్లబెల్లి మాజీ సర్పంచ్ దేవబత్తిని వెంకట నరసయ్య, సిఆర్పిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వికసిత్ కృషి సంకల్ప అభియాన్

నడిగూడెం, జూన్ 6, ప్రభాత వార్త:

నేడు ఉదయం 10 గంటలకు నడిగూడెం రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి దేవ ప్రసాద్ తెలిపారు. రైతు ముంగిట శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ జాతీయ వరి పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ బి. శ్రీదేవి, గడ్డిపల్లి వ్యవసాయ శాస్త్రవేత్త నరేష్ పాల్గొని మాట్లాడుతారని తెలిపారు. రైతులు కార్యక్రమానికి వచ్చి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. వానాకాలం సీజన్ ప్రారంభమైనందున పంటల సాగులో పాటించాల్సిన మెలకువ లపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దరఖాస్తుల స్వీకరణ



నడిగూడెం, జూన్ 6, ప్రభాతవార్త:

మండలంలోని సిరిపురం గ్రామంలో శుక్రవారం భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతులు భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను తాసిల్దార్ సరితకు అందజేశారు. తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. వివిధ భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను రైతులు అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులలో పొందుపరిచిన అంశాలన్నీ ప్రతిరోజు ఆన్లైన్ లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు గ్రామాలకు వస్తున్నందున రైతులంతా భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంపల్లి సతీష్ కుమార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెదజల్లే పద్ధతికి ప్రాధాన్యత

నడిగూడెం, జూన్ 6, ప్రభాతవార్త:

గ్రామాల్లో రైతులు వరి సాగులో వెదజల్లే పద్ధతికి ప్రాధాన్యత ఇస్తున్నారు. కూలీలు, యంత్రాలతో విత్తనాలను చల్లేందుకు ఆసక్తి చూపటం లేదు. వెదజల్లే పద్ధతిలో విత్తనాలను వినియోగిస్తూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధనకు చర్యలు తీసుకుంటున్నారు. మండలంలోని రామాపురం, రత్నవరం, శ్రీరంగాపురం, చాకిరాల, సిరిపురం, వల్లపురం తదితర గ్రామాలలో రైతులు వెదజల్లే పద్ధతిలో వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే జీలుగ విత్తనాలు చల్లారు. ఏపుగా పెరగగానే భూమిలో కలియ దున్నుతారు. ఆ తర్వాత దుక్కులు సిద్ధం చేస్తారు. నాట్లు వేస్తారు. అయితే పెట్టుబడి తగ్గించుకునేందుకు దిగుబడి పెంచుకునేందుకు రైతులు మండలంలో వెదజల్లే పద్ధతికి ప్రాధాన్యత ఇస్తున్నారు. భూసార పరీక్షలు చేయించుకుంటున్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గిస్తున్నారు. పంటల సాగులో సేంద్రీయ పద్ధతులను పాటిస్తున్నారు. సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకుంటున్నారు.

## క్రీడా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



నడిగూడెం, జూన్ 6, ప్రభాతవార్త:

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుప తమ్మ అన్నారు. నడిగూడెం మండల కేంద్రంలో స్థానిక బాలుర పాఠశాలలో 40 రోజుల నుండి వేసవి కాల క్రీడా శిక్షణ శిబిరం ముగిసింది. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఉత్తమ్ పద్మావతి యువసేన తరపున మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాట్లు చేశారు . అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ మానసికంగా శారీరకంగా ఎదుగుదలకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని క్రీడల్లో కూడా ఉద్యోగ అవకాశాలు ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు . ఓటమి ఎన్నో పాఠాలు నేర్పిస్తుందని చిన్నతనం నుండి గెలుపోవటములను స్వీకరించి జీవితంలో సవాలను స్వీకరించి క్రమశిక్షణతో మంచి స్థాయిలోకి రావాలన్నారు . యువత మద్యపానం ధూమపానం గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంతోమంది క్రీడాకారులు శిక్షణ ఇస్తూ క్రీడాకారులు క్రీడల్లో ఉద్యోగాలు ఉపాధి రంగాలలో రాణించటానికి కృషి చేస్తున్న పల్లపు నాగేశ్వరావును అభినందించి ఘనంగాసన్మానించారు . కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీరాజుద్దీన్ ఇంతియాజ్ శ్రీధర్ యువకులు శ్రీకాంత్ కరుణాకర్ హరీష్ సాయి వెంకటేష్ వంశీ సమాద్ సాయి మహేష్ మధు షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి లోతీసుకున్న ప్రతి దరఖాస్తు పరిశీలిస్తాం: ఆర్డిఓ



మునగాల జూన్ 6 ప్రభాతవార్త

భూ భారతి లో తీసుకున్న ప్రతి దరఖాస్తు పరిశీలిస్తామని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు శుక్రవారం మండల పరిధిలోని బరకత్ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన భూ భారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పెండింగ్ భూ సమస్యలను భూ భారతి లో పరిష్కరించుకోవచ్చు అన్నారు. ప్రతి రైతు భూ భారతి పై అవగాహన కలిగి ఉండాలన్నారు. రైతుల సహకారంతో మండల వ్యాప్తంగా భూ సమస్యలు లేకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు. భూ భారతి లో రైతులు 100 దరఖాస్తులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామారావు సునీల్ గవాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలించి డంపు చేసిన చెరువు మట్టి



మునగాల జూన్ 6ప్రభాతవార్త

మండల పరిధిలోని కలకోవలో చెరువు మట్టి అక్రమంగా తరలించి గ్రామంలోని ఓ మామిడి తోటలో డంపు చేసినట్లు స్థానికులు విశ్వసనీయ సమాచారం ఇచ్చారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత రెండు రోజులుగా చెరువు మట్టి రాత్రి టైం లో అధికారులు లేని సమయంలో అక్రమంగా చెరువు మట్టి అమ్మకం జరిపి 20 ట్రాక్టర్లతో మట్టి డంపు చేసినట్లు తెలిపారు. చిన్న కార్ రైతులు తోలుకోవాల్సిన చెరువుల మట్టి రాజకీయ నాయకుల ప్రమేయంతో అమ్మకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. చెరువు మట్టి గ్రామస్తులకు ఉపయోగపడాల్సి ఉండగా ఇటుక బట్టి వ్యాపారానికి చెందిన హుజూర్నగర్ వ్యక్తులు డంపింగ్ చేస్తున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు అక్రమంగా తరలిస్తున్న మట్టి విషయమై చర్యలు తీసుకొని డంపింగ్ను సీజ్ చేయాలని పలువురు కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం బడిబాట లక్ష్యం




అనంతగిరి జూన్ 06 ప్రభాత వార్త:

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం పాఠశాలకు పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా బడిబాటకు శ్రీకారం చుట్టిందని ఇంచార్జ్ ఎంపీడీవో రామచంద్రరావు, జడ్పీహెచ్ఎస్, ప్రైమరీల హెచ్ఎమ్ లు సలీమా, విప్పర్ల రమేష్, వీరస్వామి తెలిపారు. జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన గ్రామసభ అనంతరం బడిబాట ర్యాలీలో నిర్వహించారు. నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే సాధ్యమని విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యంగా సర్కారు బడుల్లో సౌకర్యాలను మెరుగుపరిచి ఊరు వాడ తిరిగి బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యత , ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాలు గురించి, పాఠశాలల్లో కల్పించే మౌలిక వసతులు, విద్యార్థినీ, విద్యార్థులకు యూనిఫార్మ్, టెక్స్ట్ అండ్ నోట్ బుక్స్, అందించుట కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటూ సదుపాయాలు మెరుగుపరుస్తూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామని బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలని గ్రామ ప్రజలకు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గ్రామ సభలో ప్రజల నుంచి ఫిర్యాదులు, సూచనలు తెలుసుకున్నామని వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడానికి ముందుకు రావాలని , దీని ద్వారా విద్య యొక్క ప్రాముఖ్యతను పెంచడం లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం నిర్వహించడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడి టీచర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

రామన్నపేట, జూన్ 6 ప్రభాతవారామన్నపేట

మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం డాక్టర్ నకిరేకంటి నాగరాజు నెలకొల్పిన నాగార్జున యుపిఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య రంగాన్ని పరిరక్షి ంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఒకనాడు మేము ప్రైవేటు పాఠశాలల్లో వ్యతిరేకంగా ఉద్యమించామని వారు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలు అంటే కార్పొరేట్ పాఠశాలను వ్యతిరేకించమని, ఇప్పుడు నెలకొల్పుతున్న పాఠశాలలో నిరుద్యోగ విద్యాధికులు ఏర్పాటు చేసే పాఠశాలల వల్ల వారు ఉపాధి పొందుతూ పదిమందికి ఉపాధి కల్పిస్తున్నారని వారు అన్నారు. మంచి నాణ్యతతో కూడిన విద్యను అందించాలని, తద్వారా విద్య రంగంలో నెల తొక్కుకుంటారని వారు సూచించారు. విలువలతో కూడిన నాణ్యమైన విద్యా అందించడం ద్వారా సమాజంలో కూడా విలువలు



పెరుగుతాయి అన్నారు. విద్యా అనే జ్ఞానం మాతృభాష ద్వారానే సంతృప్తిగా అబ్బుతుందని వారు తెలిపారు. ఐదవ తరగతి వరకు మాతృభాష నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులకు మంచి వేతనం ఇవ్వాలని వారు సూచించారు. అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలుపుతూ పాఠశాల యాజమాన్యానికి ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.

## జిఎంపిఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి రూరల్ జూన్ 06 ప్రభాతవార్త:

జిఎంపిఎస్ భువనగిరి మండల నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా దేవునూరి బాలయ్య, పాక జహంగీర్ ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. వారితో పాటుగా మండల ఉపాధ్యక్షులుగా పార్వతి దశరథ, తోటకూరి అశోక్, సహాయ కార్యదర్శిగా వడ్డే జమదగ్ని, వడి నాగరాజు, కోశాధికారిగా గంగనబోయిన పాండు, మండల కార్యవర్గ సభ్యులుగా ఏశ బోయిన అంజయ్య, గజ్జి నరసింహ, మన్నెబోయిన రాజలింగం, కదిరే జంగయ్య, తెలుకల మల్లేష్, బిట్టూరి లక్ష్మయ్య, మదిరే రాజయ్య, కుకుట్ల కృష్ణ, రసాల చంద్రయ్య లు



ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి రెండవసారి ఎన్నుకున్న సందర్భంగా తమకు మరింత బాధ్యత పెరిగిందని, గొర్రెల మేకల పెంపకదార్ల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామని తెలిపారు. తమ ఎన్నికలకు సహకరించిన జిల్లా కమిటీ సభ్యులకు, మండల కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# డాక్టర్ నాతి వీరభద్రం జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం

.సూర్యాపేట టౌన్, జూన్ 06, ప్రభాతవార్త:

పీడిత ప్రజల పక్షపాతి మానవ హక్కుల పరిరక్షణ నాయకుడు డాక్టర్ నాతి వీరభద్రం జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని గోపా జిల్లా అధ్యక్షులు బూర రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సూర్యాపేట జనరల్ హాస్పిటల్ నందు ఆయన 31 వ వర్ధంతి సందర్భంగా ఉదయం అల్పాహార వితరణ కార్యక్రమం కుటుంబ సభ్యుల సహకారంతో లయన్స్ క్లబ్ స్పందన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ డాక్టర్ నాతి వీరభద్రం పేద ప్రజల సేవ చేస్తూ పేద ప్రజల డాక్టర్ గా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తాడిత, పీడిత ప్రజల కోసం నిరంతరం పాటు పడేవారు అని అన్నారు. పేద ప్రజలకు చేసిన వైద్యం వల్ల ఎంతో మంది ప్రాణాలు నిలబడ్డాయని వారన్నారు. అతని కుమారుడు నాతి సవీందర్ కుమార్ సూర్యాపేట జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సూర్యాపేట జిల్లాలో ప్రముఖులలో ఒకరుగా తన తండ్రి 31 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి ఇలాంటి వర్ధంతి, జయంతి లను ప్రతి సంవత్సరం పేద ప్రజల పక్షాన చేసుకోవాలని ఆయనను అభినందించారు. అలాసపురి సుధాకర్



అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాతి సవీందర్ కుమార్, నాతి సంపత్ కుమార్, సముద్రాల మనోహర్ బాబు, తంగెల లక్ష్మీకాంతరెడ్డి, లింగమంతుల గుట్ట మాజీ చైర్మన్ కోడి సైదులు, రాచకొండ శ్రీనివాస్, ఉన్నాం సత్యనారాయణ రావు, సింగిరికొండ సుకుమార్, గవ్వ కేశవరెడ్డి, చేరాల వేణు, రేషం రాజు, బొడ్డు కాటమయ్య రాజు, కప్పల వెంకన్న, శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు..

# ముస్లిం సోదరులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండ చూడాలి

సూర్యాపేట టౌన్, జూన్, 06, ప్రభాతవార్త:

శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జనగాం రోడ్డు కు వెళ్లే సమీపంలో బక్రీద్ సందర్భంగా ఈద్గాలో జరిగే ఏర్పాట్లను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిఅనంతరం ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల కోసం ఈద్గాకు వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు,ఏపీసీసీ సభ్యులు ..రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సూచన మేరకు ముస్లిం మత పెద్దల సలహాలతో రూట్ మ్యాప్ ఏర్పాటు చేశారు అని అన్నారు.ఈ యొక్క రూట్ మ్యాప్ సూర్యాపేట పట్టణం నుంచి పొట్టి శ్రీరాములు సెంటర్, పోస్ట్ ఆఫీస్, కోర్టు చౌరస్తా, ఎస్వీ కాలేజ్ గుండా ఈద్గాకు వెళ్లి ప్రార్థన అనంతరం అంజనీపురి కాలువ నుండి తిరిగి వెళ్లాలని తెలిపారు.ఈద్గాకు వెళ్లే మార్గాలను, ఈద్గాను పరిశీలించి



ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని పోలీసు వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ కౌన్సిలర్ అనంతుల యాదగిరి గౌడ్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు...




## నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైన సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

రామన్నపేట, జూన్ 6 ప్రభాతవార్త





మండలంలోని సిరిపురం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు బింగి నవ్యశ్రీ, కడారి లింగస్వామి నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) కు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. పురుషోత్తం రెడ్డి శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఘనతను సాధించిన వీరికి నెలకి వెయ్యి రూపాయల చొప్పున తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ పూర్తి అయ్యే వరకు నాలుగు సంవత్సరాలు స్కాలర్షిప్ వస్తుందని తెలిపారు.ఇటీవల విడుదలైన పదవతరగతి ఫలితాల్లో 100!! ఉత్తీర్ణత సాధించారు.ఇదే స్ఫూర్తితో తోటి విద్యార్థులు బాగా చదవాలని గ్రామ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ బడులో చదివించాలని కోరారు. మండలంలో స్కాలర్షిప్ సాధించిన ఘనత సిరిపురం పాఠశాలకు దక్కడం సంతోషకరమని అన్నారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులు

భువనగిరి రూరల్ జూన్ 06 ప్రభాతవార్త



:ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని,గత ప్రభుత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లాకు మంజూరు చేసిన మెడికల్ కాలేజీని భువనగిరి పట్టణంలోనే ఏర్పాటు చేయిస్తానని మాట ఇచ్చి మాట తప్పిన భువనగిరి ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా భువనగిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపడుతుందని గ్రహించిన భువనగిరి ఎమ్మెల్యే శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలను భువనగిరి నుండి తరలిస్తే ప్రజలతో కలిసి రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల అందజేత

చౌటుప్పల్, జూన్ 6 ప్రభాతవార్త

ఆడ బిడ్డలు గల పేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మీ వరప్రసాదమని మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త పబ్బు రాజుగౌడ్‌లు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో కళ్యాణ లక్ష్మీ పథకం కింద 40 మంది లబ్దిదారులకు, 38 సిఎంఆర్ఎఫ్ కింద మంజూరు అయిన చెక్కులను ఆయన ఆదేశాల మేరకు శుక్రవారం తహశీల్దార్ వీరాబాయితో కలిసి వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, నాయకులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, మొగుదాల రమేష్‌గౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, బొడిగె బాలక్రిష్ణగౌడ్, నల్ల నరేందర్‌రెడ్డి, పెద్దగోని రమేష్, వెంకట్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# దోనియాలలో రెవెన్యూ సదస్సులను సందర్శించిన ఆర్డిఓ

**కొండమల్లేపల్లి,6జూన్.(ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని దోనియాల గ్రామంలో శుక్రవారం తహసీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను ఆర్డీవో రమణారెడ్డి సందర్శించారు. అనంతరం లబ్దిదారల సమస్యలను ఆర్డీవో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన ధరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబందిత రిజిస్టర్‌లలో వివరాలు రాయాలని అధికారులను ఆదేశించారు. ధరఖాస్తు స్వీకరణ, హెల్ప్‌డెస్క్‌లను, రిజిస్టర్‌లను ఆర్డీవో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సమస్యలవారిగా అర్జీలను విభజిస్తూ పక్కాగా రికార్డులను పొందుపరచాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన



ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. భూ సమస్యలు ఉన్న ప్రజలు ఈ సదస్సులకు హాజరై దరఖాస్తులు సమర్పించాలని ఆర్డీవో సూచించారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి ధరఖాస్తును స్వీకరించాలని సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఒకవేళ సమ్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో ధరకాస్తుదారునికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యేరీతాఇలో తెలియజేయాలన్నారు. ఎట్టి పరిస్థితిత్తుల్లోనూ ధరఖాస్తుదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకూడదని సదస్సుల్లో అర్జీలు అందించేందుకు వచ్చేవారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ బృందాలకు హితవు పలికారు. ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ సదస్సులు ముగిసిన వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావులేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ నరేందర్, ఆర్డీవో సిసి హరీష్‌రెడ్డి, ఆర్ఐ దయాకర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్స్ కవిత, సుష్మ, పంచాయతీ సెక్రటరీ కోటేష్, విఆర్ఏ రామకృష్ణ, రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

**గట్టుప్పల్,6జూన్.(ప్రభాతవార్త):** గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బడిబాట కార్యక్రమం ప్రారంభమైయింది. ఈ నెల 6నుండి 12వ తేదీ వరకు గ్రామ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాద్యాయుల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాద్యాయుడు కె. సుభాష్‌చందర్ తెలిపారు. విద్యార్థుల హాజరు పెంచడం, తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించడం, ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించడం బడిబాట ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకోసం అన్నిరకాల వసతులు, శిక్షణ



అవకాశాలు, ఆరోగ్యకరమైన విద్యావాతావరణం ఉంటుందని అధ్యాపకులు తెలిపారు. గత విద్యాసంవత్సరంలో చివరిలో వందశాతం ఉత్తీర్ణత సాధించడంద్వారా ఈ పాఠశాల తన నాణ్యతను మరోసారి నిరూపించుకుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు చెల్లిస్తూ ఆర్థిక భారానికి లోనవవద్దని తల్లిదండ్రులకు సూచించారు. మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. విద్యానాణ్యత, నిపుణులైన అధ్యాపకులచే బోధన, ప్రభుత్వ పథకాల లబ్ది పిల్లల భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దుతాయని వివరిస్తూ, పిల్లలను గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయుడు కె. సుభాష్‌చందర్, ఉపాద్యాయులు దేవదాస్, ఎన్. లింగయ్య, బి. వశస్వతచారి, మల్లయ్య, మల్లేష్, సుమ, ఉన్నిసబేగం, కె. పరమేశ, విద్యాకమిటీ మాజీ చైర్మన్ భీమనపల్లి శ్రీరాములు, రిజ్వాన, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్‌స్థాయి విద్య

**బడుల్లో మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన విద్యాబోధన**

**విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు, ఉపాద్యాయులు**

**చింతపల్లి,6జూన్.(ప్రభాతవార్త):** బడిఈడు పిల్లలను బడిలో చేర్పేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఎంఈవో నీరుడు అంజయ్యఅన్నారు. శుక్రవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గ్రామసభలను నిర్వహించి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులోభాగంగా గడియగౌరారం జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో గ్రామసభను ఏర్పాటు చేసి తల్లిదండ్రులకు సర్కార్ బడులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుకునేవిదంగా పాఠశాలల్లో అన్నివిధాల సౌకర్యాలు ప్రభుత్వం సమకూరుస్తుందన్నారు. ఉచితంగా ఉదయం టిఫిన్‌తోపాటు మద్యాహ్న భోజనాన్ని అందిస్తూ ఉచిత పాఠ్యపుస్తకాలుస్కూల్ యూనిఫాంవంటి ఎన్నో సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. మన ఊరు-మన బడితో ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని భవిత



సెంటర్‌ను ఐర్పీలు, సిఆర్పీలతో కలిసి సందర్శించారు.

**చింతపల్లిలో:** చింతపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాద్యాయురాలు రమావత్ లక్ష్మి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి, గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించినట్లు, బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయిని, ఉపాద్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**కుర్మపల్లి:** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాద్యాయుడు మారెడ్డి





నారాయణ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయుడు పద్మాచారి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాఠశాలలో గ్రామసభ నిర్వహించి బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి బయటి పిల్లలను తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించేదిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మన ఊరు బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. రానున్న విద్యాసంవత్సరంలో గుణాత్మక విద్యను అందించే దిశగా ప్రభుత్వ అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జూన్‌నుంచి ప్రారంభమయ్యే కొత్త విద్యాసంవత్సరంలో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయిని, ఉపాద్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి

**గట్టుప్పల్,6జూన్.(ప్రభాతవార్త):** బక్రీద్ పర్వదినాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని గట్టుప్పల్ ఎస్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ పండుగ సమయంలో సామాజికతకు భగం కలిగించే విద్వేషపూరిత పోస్టులు మీడియాలో షేర్ చేయకూడదని



హెచ్చరించారు. అలాంటి పోస్టులు పెట్టిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు సహనంగా, స్నేహపూరిత వ్యవహరించి శాంతియుతంగా పండుగ జరుపుకోవాలని ఎస్ఐ వెంకట్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.





## గుమ్మడవెల్లిలో పది మేకలు చోరీ



**కొండమల్లేపల్లి,6జూన్.(ప్రభాతవార్త):** దొడ్డిలో ఉన్నటువంటి పది మేకలను గుర్తు తెలియని దుండగులు ఎత్తికెళ్లిన సంఘటన గురువారం రాత్రి గుమ్మడవెల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ రమేష్, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎస్‌కె షరీఫ్‌బి మేకలను కాచుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. రోజుమాదిరిగానే తన మేకలను పొలానికి మేతకు తీసుకెళ్లి గురువారం సాయంత్రం ఊరిలో ఉన్నటువంటి తన మేకలదొడ్డిలో 50 మేకలను కట్టేసి ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగకులు దొడ్డిలోకి చొరబడి లక్షల రూపాయల విలువచేసే 8 మేకలు, 2 పోతులు మొత్తం 10మేకలను ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. బాధితులరాలు షరీఫ్‌బి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, చోరీ జరిగిన మేకల దొడ్డిని పరిశీలించినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో రైతులు తమ పశువులు, మేకలు, గొర్రెలు చెరీకి గురికాకుండా రాత్రివేళలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## ఉపకార వేతనాలు చెల్లించాలి

**కొండమల్లేపల్లి,6జూన్.(ప్రభాతవార్త):** పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఉపకారవేతనాలు, ఫీజ్ రీయంబర్స్‌మెంట్‌ను వెంటనే చెల్లించాలని ఆలిండియా స్టూడెంట్ సోషల్ సర్వీస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు రామావత్ వినోద్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సుమారు 8వేల కోట్ల రూపాయల పెండింగ్ ఫీజ్ రీయంబర్స్‌మెంట్ బిల్లులను వెంటనే చెల్లించాలని, ఉపకార వేతనాలు అందకపోవడంతో పేద మద్యతరగతి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి



**చండూరు,6జూన్.(ప్రభాతవార్త):** మున్సిపాలిటీ పరిధిలో 400మీటర్ల రోడ్డుపనులను శుక్రవారం ఉదయం మార్నింగ్ వాకింగ్‌లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పరిశీలించారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. రోడ్డు విస్తరణ పనులకు షాపు యజమానులు సహకరించాలని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మున్సిపాలిటీని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. కార్యక్రమంలో కమీషనర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొరిమి ఓకారం, దోటి సుజాత వెంకన్నయాదవ్, డా. కోడి శ్రీనివాసులు, కోడి గిరిబాబు, అబ్బనబోయిన లింగయ్య, భీమనపల్లి శేఖర్, పున్న ధర్మేంద్ర, కల్లెట్ల మారయ్య, ఖలీల్, గణేష్ పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**చండూరు రూరల్,6జూన్.(ప్రభాతవార్త):** భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని మండల డిప్యూటీ తహసీల్దార్ నిర్మల పేర్కొన్నారు. శుక్రవారం కస్తాల గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూ సమస్యలపై రైతులు రెవెన్యూ సదస్సులో ధరఖాస్తు చేసుకొని పరిష్కరించుకోవాలని అన్నారు. కస్తాల గ్రామంలో 70 ధరఖాస్తులు స్వీకరించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శేఖర్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# మాదక ద్రవ్యాల రైతు జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల సమన్వయంతో కృషి చేయాలి

జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్

జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలి

ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి

రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలి






**నల్గొండ. ప్రభాతవార్త .జూన్ 6** జిల్లాలో ఉన్న జాతీయ రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు తగ్గించడానికి అవలంబించాల్సిన విధానాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నల్గొండ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ అధ్యక్షతన జిల్లా రోడ్డు సేఫ్టీ మీటింగ్ జరిగింది. రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా నివారించడం కోసం పోలీసు, రోడ్లు మరియు భవనాలు, ఎక్సైజ్, ఆర్టీవో, ఆర్టీసీ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. నల్గొండ జిల్లా గుండా వెళ్లే జాతీయ రహదారులు 65, 167, 565, 365, 575 లతోపాటు నార్కట్పల్లి నుండి అద్దంకి వెళ్లే రాష్ట్ర రహదారులపై మొత్తం ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించడం జరిగిందని, వీటిలో అత్యధికంగా హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లే జాతీయ రహదారి 65 పై ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఆ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలు ప్రారంభమవుతున్న క్రమంలో ప్రవేట్ బస్సులను ఫిట్నెస్ చెక్ చేయాలని, అలాగే ఓవర్ లోడ్ వెళ్లడం వలన అధిక ప్రమాదాలు జరగకుండా నివారించుటకు తనికీలు చేయాలని అన్నారు. నల్గొండ నుంచి కొండమల్ల పై ఎస్.హెచ్ 18 పైన తరచూ అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాల నివారణకు రోడ్డుకు ఇరువైపుల మట్టి పోయించి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని నేషనల్ హైవే, స్టేట్ హైవే, పంచాయతీ రోడ్డుల మూలలపై కంపచేట్లు తొలగించాలని అన్నారు. ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రమాదాలు జరిగిన వెంటనే బాధితులను ప్రాథమిక తక్షణ చర్యల కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ళిళిళి ద్వారా ప్రజలకు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు అన్నారు. అన్ని శాఖలు కలిసి ఒక్క ప్రాణం కూడా పోకుంట చూడాలని కోరారు. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల సమన్వయంతో కృషి చేయాలని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను అమ్మేవారిని, వినియోగించే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దేందుకు గాను మిషన్ పరివర్తన్ క్రింద అవగాహన కార్యక్రమాలను, చర్యలను తీసుకుంటున్నప్పటికీ మరోసారి అన్ని పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఎవరైనా విద్యార్థులు గంజాయి, మాదకద్రవ్యాలు తీసుకుంటున్నట్లు దృష్టికి వస్తే వెంటనే తెలియజేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు ఎక్కడైనా గంజాయి పండిస్తున్నట్లయితే గుర్తించి అలా గంజాయి పండించిన వారికి రైతు భరోసా వంటివి నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి, ఇతర మాదక్ర ద్రవ్యాలను అరికట్టడంలో నిఘా పెంచి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకొని ఎక్కడికక్కడే గంజాయిని అరికట్టుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యస్.బి సీఐ రాము, డి.టి.ఆర్బి రిటైర్ సిఐ అంజయ్య, ఆర్ అండ్ బి, నేషనల్ స్టేట్ హైవే ఇంజనీర్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, ఆర్టీసీ అధికారులు, విద్యా శాఖ అధికారులు, హెల్త్ డిపార్ట్మెంట్, అగ్రికల్చర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య

ప్రారంభమైన బడిబాట




**చిట్యాల రూరల్, జూన్ 06, ప్రభాతవార్త :** గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులతో పాటు నాణ్యమైన విద్య అందు తుందని చిట్యాల తహసీల్దార్ జి. క్రిష్ణ అన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శుక్రవారం చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు ధీటుగా నాణ్యమైన విద్యాబోధన, విద్యార్థులకు ఉచితంగా రెండు జతల యూనిఫాంలు, సన్న బియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలతో పాటు అందిస్తున్న అన్ని వసతులను వివరించి, విద్యార్థులు సంఖ్యను పెంచాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని సూచించారు. అనంతరం బడిబాట కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఇంచార్జ్ హెచ్ఎం గీత, ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు అశోక్ రెడ్డి, రఘు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఆవుల మాధవి, గ్రామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రారంభమైన బడిబాట

చిట్యాల రూరల్, జూన్ 06, ప్రభాతవార్త :





చిట్యాల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, పెద్దకాపర్తి, వెలిమినేడు గ్రామాల్లోని జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టారు. అనంతరం సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులను వివరించారు. తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, హెచ్ఎంలు అరెడ్ల వెంకట్ రెడ్డి, లుకెందర్ రెడ్డి, నర్సిరెడ్డి, హేమలత, పంచాయతీ కార్యదర్శి ఎం. కృష్ణయ్య, లింగస్వామి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బుస్సు అంజమ్మ, మాజీ చైర్మన్ బత్తుల నర్సింహ, ఉపాధ్యాయులు ఎం. శ్రీనివాసులు, అండాలు, వెంకట్రావు, అఫ్జల్ షరీఫ్, ఉప్పల పద్మ, రాంరెడ్డి, నరసింహ, ప్రణయ, వెంకటరెడ్డి, మల్లి కార్జున్, శ్రీలత నాయకులు కాటం సత్తయ్య, అంశల సత్యనారాయణ, దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, అంతటి రాజు, దేశగోని మల్లేష్, గోలి గణేష్, గ్రామస్తులు, తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కుంభాభిషేక పూజలు

చిట్యాల రూరల్, జూన్ 06, ప్రభాతవార్త :



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాకుంభాభిషేకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రెండో రోజు పూజ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా శ్రీరామలింగేశ్వర స్వామికి పంచామృతాభిషేకం, మండప పూజ, వేద పారాయణం, మూలమంత్ర జప హోమం, సహస్ర కుంకుమార్చన, నీరాజన మంత్రపుష్పం, చతుర్వేద స్వస్తి, ప్రదోష పూజలతో పాటు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఆలయ నిర్మాణ దాతలు కంచర్ల కృష్ణారెడ్డి, నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అర్చకుడు క్రిష్ణ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పెద్దబోయిన సత్తయ్య యాదవ్, మాజీ సర్పంచ్ సుంకరి యాదగిరిగౌడ్, ఉయ్యాల నాగరాజుగౌడ్, సుంకరబోయిన నర్సింహ్మా, ఆడెపు భిక్షం, ఉయ్యాల నర్సింహ్మా, దోటి భిక్షం, బత్తుల వంశీ, భాస్కర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన అజీమోద్దీన్ , ఇలియాస్ పటేల్

దేవరకొండ, జూన్ 06, ప్రభాతవార్త:





బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని సామరస్యం , ఐక్యతను పెంపొందిస్తుందని దేవరకొండ ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్ , ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇలియాస్ పటేల్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండగ నుంచి అల్లాహ్ అనుసరించిన మార్గాన్ని మన మంచి కోసం మనం కూడా అనుసరిస్తూ జీవితంలో కొత్త వెలుగులు పొందాలని, అల్లాహ్ అనుగ్రహంతో మన జీవితంలో అన్ని రకాల సమస్యలు తొలగి పోవాలని కోరుకుంటూ ప్రతి ఒక్క ముస్లిం సోదరుడికి బక్రీద్ పండగ సందర్భంగా శుక్రవారం ఒక ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.




# రోడ్డును కమ్మేస్తున్న కంపచెట్లు

**ప్రయాణికుల ఇబ్బందులు**

**ఎదురుగా వాహనం వచ్చినా దారి ఇవ్వలేని పరిస్థితి**

**కంప చెట్లు గీరుకుపోయి ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలు**

**పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు**





**దేవరకొండ, జూన్ 06, ప్రభాతవార్త:** మండలంలోని తాటికోల్ వెళ్లే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు ఏపుగా పెరిగాయి. దీంతో వాహన దారులకు అసౌకర్యంగా మారింది. సంబంధిత అధికారులు కంప చెట్లు తొలగించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే దేవరకొండ పట్టణం నుండి తాటికోల్ వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లు ప్రమాదకరంగా మారాయి. ఇదే రోడ్డులో వివిధ గ్రామాల నుండి బైకులు, ఆటోలు తదితర వాహనాలలో దేవరకొండ పట్టణానికి తరచుగా వివిధ పనుల నిమిత్తం ప్రజలు వచ్చి వెళ్తుంటారు. ఈ క్రమంలో రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు పెరగడంతో పగలు, రాత్రి ప్రయాణం భయం భయంగా మారింది. ఈ దారి గుండా పోయే వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకోవడమే కాకుండా ఈ రోడ్డు దారిన వెళ్లే సరే ఎప్పుడు ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందో అనే భయం గుర్తు రాక తప్పదు. కాగా ఈ రోడ్డు మార్గంలో కాచారం, వైదోని వంపు, గొల్లపల్లి, పెద్ద గ్రామపంచాయతీ అయినా తాటికోల్ మీదుగా మంగలోని బావి, డిండి మండలానికి చెందిన గ్రామాలు కామేపల్లి, టి గౌరారం నెమలిపూర్, ఖానాపూర్, చెరుకుపల్లి తో పాటు వివిధ తండాలకు చెందిన ప్రజలు ఈ రోడ్డు మార్గాన నిత్యం వంద లాది వాహనాలతో డిండి వరకు ప్రయాణిస్తుంటారు. పెరిగిన కంప చెట్లను తొలగించకపోవడంతో ప్రయాణం ఈ మార్గాన ఆ గ్రామాల ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. రాత్రి సమయంలో ఎదురుగా వచ్చే వాహనానికి మరో వాహనం సైడ్ ఇచ్చే సమయంలో లైట్ వెలుగు కు కంప చెట్లు కనిపించక కంప చెట్లు గీరుకు పోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. పగలు కూడా ఇదే పరిస్థితి ఉంది. ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# తొరగల్ గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు

*నల్గొండ / కనగల్ మండలం / జూన్ 06,(ప్రభాతవార్త:*




నల్గొండ జిల్లా కనగల్ మండలం తొరగల్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం 2025 రెవెన్యూ సదస్సులు శుక్రవారం డిప్యూటీ తహసిల్దార్ ఆజం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూ సమస్యలను సత్వరం పరిష్కరించుకోవడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని గ్రామాల్లోని రైతులు ఆఫీసులు చుట్టూ, అధికారుల చుట్టూ తిరగకుండా గ్రామ పంచాయతీలోనే భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రజలకు అవకాశం కల్పిస్తూ వారి నుండి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఏదైనా భూ సమస్య ఉన్నటువంటి రైతులు భూ భారతి చట్టాన్ని సంయోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అక్తర్ అలీ, సీనియర్ అసిస్టెంట్ సుశీమిత్, మాజీ సర్పంచ్ చెరబోయిన మాధవి యాదయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్ రావు**




**కట్టంగూర్, జూన్ 6, ప్రభాతవార్త** బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కట్టంగూర్ ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్ రావు పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో వసతులు కల్పించడంతో పాటు మధ్యాహ్న భోజనం, యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విశాలమైన గదులు, ఆటస్థలాలు, సైన్స్ ల్యాబ్, గ్రంథాలయ సౌకర్యాలతో పాటు డిజిటల్ తరగతుల ద్వారా ఆధునిక పద్ధతులతో విద్యా బోధన చేస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి అంబటి అంజయ్య, ఎంపీఓ చింతమల్ల చలపతి, ఏపీఎం కస్పరాజు సైదులు, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, ఉపాధ్యాయులు, అంథోని, నీరజ అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం

*నల్గొండ రూరల్ మండలం జూన్ 06,(ప్రభాతవార్త:*



నల్గొండ మండల పరిధిలోని ఖాజీ రామారం గ్రామ పంచాయతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యుగంధరా చారి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ఊరి బడుల్లో మన ఊరి పిల్లలను చేర్పించి ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత విద్యాబోధన నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు దుస్తులు మధ్యాహ్న భోజనంతో పాటు సకల సౌకర్యాలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. గ్రామంలోని ప్రజాప్రతినిధులు గ్రామస్తులు అధిక సంఖ్యలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ బడులను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని ఉపాధ్యాయులు భారతి, నరేందర్, పారిజాతం, షాహిన్ తబుస్సుం, రాధిక, బిక్షం, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, మాజీ సర్పంచ్ షేక్ మున్వర్ షబ్బీర్ బాబా, ఉప సర్పంచ్ చింత కిరణ్, అంగన్వాడి టీచర్ పూలమ్మ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దైవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

**దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**





**డిండి, జూన్ 6, ప్రభాతవార్త** డిండి మండలం సింగరాజుపల్లిలో ఏర్పాటుచేసిన తృతీయ బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సంస్కృతికి ప్రతి బింబం నాభిశిల ఉత్సవమన్నారు. గ్రామ ప్రజలను సంరక్షి ంచే పొలిమేర దేవతలను ఈ సందర్భంగా పూజించు కోవడం శుభదాయకమన్నారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల ప్రతి రూపం నాభిశిల. వేల సంవత్సరాలుగా గ్రామ నిర్మాణంలో అత్యంత పవిత్రంగా పూజించే ఆది దేవుడి ప్రతి రూపం నాభిశిలన్నారు. ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని సన్మా నించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య

*డిండి, జూన్ 6, ప్రభాతవార్త*



202526 విద్యాసంవత్సరానికి సంబంధించిన బడిబాట కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డిండిలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు పి.పాపిరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు జి.రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను అన్ని వసతులతో కూడిన సొంత భవనాలలో నాణ్యమైన విద్య ప్రభుత్వం ఉచితంగా అందించబడుతుందని, డిండి గ్రామ ప్రజలు ప్రభుత్వ పాఠశాలల్లో బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఏటీ కృష్ణ, బలుముల ప్రేమ్ కుమార్, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో స్వామివారికి లక్ష పుష్పార్చన.

*యాదగిరిగుట్ట జూన్ 6 ప్రభాతవార్త :*



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి క్షేత్రంలో శుక్రవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని స్వామి అమ్మవార్లకు నిత్య పూజల అనంతరం ఆలయ ముఖ మండపం నందు బంగారు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి రంగు రంగుల పూలతో స్వామి అమ్మవార్లకు లక్ష పుష్పార్చన వైభవంగా



నిర్వహించిన ఆలయ అర్చకులు.. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆలయ అర్చకులు అధికారులు భక్తులు పాల్గొన్నారు.

# స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు



*యాదగిరిగుట్ట జూన్ 6 ప్రభాతవార్త :*

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని శుక్రవారం ప్రముఖులు దర్శించుకున్నారువైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ, మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి . ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు స్వామివారిని దర్శించుకున్నారు.ముందుగా కొండపైకి చేరుకున్న ప్రముఖులకు ఆలయ ఈవో ఎస్. వెంకట్రావ్ ,తిళీ అధికారులు ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయ స్వాగతం పలికారు అనంతరం స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు తదుపరి ఆలయ ముఖ మండపంలో ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం నిర్వహించారు అనంతరం ఆలయ ఈవో ఎస్. వెంకట్రావ్ ,తిళీస్వామి వారి లడ్డు ప్రసాదం, స్వామి వారి ఫోటో జ్ఞాపికను అందజేశారు.

# అధ్యంతం యాదగిరిగుట్ట గురించి మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి

*తుర్కపల్లి, జూన్ 6 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం తిరుమలపురం వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి అధ్యంతం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి పుణ్యక్షేత్రం గూర్చి ప్రస్తావన చేశారు. గత పాలకులు చేసిన తప్పిదాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన దిద్దుబాటు చర్యలు అభివృద్ధి పనుల గూర్చి వివరిస్తూ తనదైన శైలిలో మాట్లాడి యాదగిరీషుని భక్తుల మన్ననలు పొందారు.యాదగిరిగుట్ట నరసింహస్వామి ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం వచ్చిందని, గత ప్రభుత్వం గుట్టపైన భక్తులను నిద్రకు అనుమతించలేదని, ఆటోలను అనుమతించలేదని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక చొరవతో ఆ రెండింటి సమస్యలు పరిష్కరించి భక్తులకు సేవలందించామన్నారు. త్వరలోనే టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట దేవస్థాన బోర్డు ఏర్పాటు చేనున్నట్లు చెప్పారు.యాదగిరిగుట్టలో యూనివర్సిటీ స్థాయిలో విద్యావ్యవస్థ రూపొందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. భక్తుల సహకారంతో స్వర్ణ గోపురం ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి సాక్షి గా చేసిన హామీలను గత ప్రభుత్వ0 నెరవేర్చకపోవడం వల్లే ప్రజలు బుద్ధి చెప్పారన్నారు.యాదగిరిగుట్ట శ్రీ స్వామివారి సాక్షి గా ఆశీర్వదిస్తే ఆగమైన తెలంగాణను అభివృద్ధి చేసి చూపిస్తానని దశాబ్ద కాలం పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఊహించని తీరులో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు సీఎం హామీ ఇచ్చారు. శ్రీ స్వామివారి ఆశీర్వాదంతో బీర్ల ఐలయ్య, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు మాదిరిగా ఆరుసార్లు గెలవాలని నూరేళ్లు జీవించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి షెడ్యూల్

తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య మంత్రి శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి 4:13 నిమిషాలకు ఏలీప్యాడ్ వద్ద నుండి సభ సలికి చేరుకున్నారు. 4: 15 నిమిషాలకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. యాదగిరిగుట్ట వేద బ్రాహ్మణులు వేద ఆశీర్వచనాన్ని అందజేశారు. 4:19 నిమిషాలకు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.4 : 23 నిమిషాలకు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు.4:30. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్వాగత ఉపన్యాసం చేశారు. ముఖ్యమంత్రి 5: 27 నిమిషాలకు ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రారంభించారు. 6:03 నిమిషాలకు ప్రసంగాన్ని ముగించారు. అనంతరం అందరూ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగులు, మహిళా సంఘాలకు 54 కోట్ల 70 లక్షల రుణాల చెక్కును అందజేశారు. తిరిగి 6: 17 నిమిషాలకు హెలిపాడ్ ఎక్కి వెళ్లారు

# కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు.



*కోదాడ, జూన్ 6, ప్రభాతవార్త:*

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం హైదరాబాద్ కు చెందిన స్టార్ట్ టెక్ కంపెనీ ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గాంధీ తెలిపారు కళాశాలకు చెందిన 17 మంది విద్యార్థులు నియామకాలు పొందినట్లు ఆయన తెలిపారు ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ 3 లక్షలు ఉంటుందని కంపెనీ హెచ్ఆర్ వినయ్ విద్యాసాగర్లు తెలిపారు ఎంపికైన విద్యార్థులను, ప్రాంగణ ఎంపికలకు విద్యార్థులు ఎంపిక కావడానికి కృషిచేసిన ప్లేస్మెంట్ అధికారి ఎజాజ్ ,రమేష్ రెడ్డి లను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావులు అభినందించారు

# మన ఊరు బడిని మనమే కాపాడుకుందాం

## ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ విద్యను అందరూ వినియోగించుకోవాలి

*నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 6*




ప్రభుత్వ పాఠశాలలో అందించే నాణ్యమైన విద్యను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచు కోవాలని పిలుపునిచ్చారు మహాసేన యూత్ సభ్యులు.శుక్రవారం మండలంలోని యల్లారెడ్డి గూడెం గ్రామంలో నిర్వహించిన ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో మహాసేన యూత్ సభ్యులు పాల్గొని గ్రామ ప్రజలకు ప్రభుత్వ పాఠశఆల విద్యపై అవగాహన కల్పించారు. ఎంతో చరిత్ర కలిగిన వందలాది మంది విద్యార్థులను ఉద్యోగాలుగా మరియు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిగూడెం పాఠశాలలో మన విద్యార్థిని విద్యార్థులను అందరిని చేర్పించవలసిందిగా మా వంతు ప్రయత్నం మేము చేస్తాం అదేవిధంగా గ్రామ ప్రజలు మన తమ పిల్లల్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించి వారి పిల్లల బంగారు భవిష్యత్తుకు తోడ్పడగలరని , మన ఊరు బడిని మనమే కాపాడుకుందాం అని కోరుతూ ఈ సంవత్సరం మార్చి నెలలో నిర్వహించిన పరీక్షలు మండల స్థాయిలో మొదటి స్థానాన్ని మన గ్రామ పాఠశాల చేజిక్కించుకోవడం జరిగింది. మంచి బోధన ఉత్తమమైన ప్రధానోపాధ్యాయులు మన పాఠశాలలో ఉండడం మన అదృష్టం కావున గ్రామ ప్రజలు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేద్దామని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య




*కోదాడ, జూన్ 6, ప్రభాతవార్త:*

స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో పాఠశాలలో ఉన్నటువంటి సౌకర్యాలు, కల్పిస్తున్న వసతులు, ప్రత్యేక దృష్టి పెడుతున్న అంశాల గురించి తెలియజేస్తూ కరపత్రం, ఫ్లెక్సీలతో బడిబాట ర్యాలీ కార్యక్రమాన్ని ఎంఈఓ సలీం షరీఫ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 26 విద్యా సంవత్సరానికి తెలుగు ఇంగ్లీష్ మీడియం, బాలురు బాలికలకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు, విద్యార్థులకు ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్య తో విద్యార్థులకు సంపూర్ణ వికాసం జరుగుతుందని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కంప్యూటర్ విద్య ను అందిస్తున్నామని తెలిపారు. చదువుతోపాటు విద్యార్థుల ప్రవర్తన, సంస్కారం పై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. ఈనెల 6 నుండి 19వ తేదీ వరకు ప్రత్యేకంగా అడ్మిషన్ల కొరకు బడిబాట ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో చెరువు కట్ట బజారు, ముస్లిం బజార్లో ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులకు వివరించి, పిల్లల నమోదు కార్యక్రమాన్ని చేపట్టినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ, ఈ. శ్రీనివాసరెడ్డి, కె. రామకృష్ణ, బి. కనకమ్మ, కె. పాండురంగ చారి, ఎస్ కె. ఖాజామియా, ఎం. జానకిరామ్, కె. రవి, అశోక్ గౌడ్ ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని కాపుగల్లు చిమిరియాల మంగళ్ తండా గ్రామాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.

# టీజీ ఐసెట్ 2025 పారదర్శకంగా నిర్వహించేందుకు ఆధునాతన సాంకేతికత

*నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 6*

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నల్లగొండ ఆధ్వర్యంలో, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆదేశానుసారం నిర్వహించనున్న టి జి ఐసెట్ 2025 అత్యంత పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అధునాతన సాంకేతికతను వినియోగించనున్నట్లు కన్వీనర్ ఆచార్య అల్వాల రవి తెలిపారు. ఎంబీఏ మరియు ఎంసీఏలో అడ్మిషన్ కొరకు నిర్వహించే ఎంట్రన్స్ పరీక్షను జూన్ 8, 9వ తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షను జూన్ 8న ఉదయం పది గంటల నుండి 12:30 వరకు మొదటి విడత, మధ్యాహ్నం 2:30 నుండి 5 గంటల వరకు రెండో విడత, జూన్ 9న 10:00 నుండి 12:30 వరకు మొదటి విడతల్లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 16 జోన్లు, మొత్తం 96 పరీక్ష కేంద్రాల్లో పరీక్షను నిర్వహించనున్నారు. మొత్తం 71 757 మంది అభ్యర్థుల్లో, స్త్రీలు అత్యధికంగా 37,331, పురుషులు 34409, 17 ట్రాన్స్ జెండర్ అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థుల సంఖ్యను బట్టి ఒకరు లేదా ఇద్దరు సీనియర్ అధ్యాపకులు పర్యవేక్షించనున్నట్లు ఆయన తెలిపారు. హాల్ టికెట్లను టీజీ ఐసెట్ అధికారిక వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన తెలిపారు. హాల్ టికెట్లు పొందుపరిచిన క్యూఆర్ కోడ్ ద్వారా అభ్యర్థులు తమ తమ పరీక్ష కేంద్రాలకు సులువుగా చేరుకోవచ్చునని తెలిపారు. అభ్యర్థులు ఒక గంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల నియమాన్ని పాటించనున్నట్లు, ఆలస్యంగా వచ్చిన వారిని అనుమతించబోనట్లు ఆయన తెలిపారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లతో పాటు ప్రభ్నుత్వ ఆమోదించిన ఏదైనా ఐడి కార్డును తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. హాల్ టికెట్ లో పరీక్ష యొక్క సూచనలను అభ్యర్థులు విధిగా పాటించాలని సూచించారు.

# ఉచిత శిక్షణ శిబిరాలతో ఉన్నతస్థాయికి ఎదగాలి

## -ముగిసిన వేసవి ఉచిత వాలీవాల్ శిక్షణ

*మిర్యాలగూడ, మే 6 ప్రభాతవార్త*

జిల్లా యువజన క్రీడాశాఖ నల్లగొండ వారి అధ్వర్యంలో గత నెల 1న మిర్యాలగూడ పట్టణంలోనిఇందిరమ్మకాలనీ 6వ వార్డులో ప్రారంభమైన వేసవి ఉచిత వాలీబాల్ శిక్షణ నేటితో ముగిసింది. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోపేద విద్యార్థులను శారీరకంగా , మానసికంగా దృఢంగా చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచిత వాలీబాల్ శిబిరాన్నిఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి అవకాశాలను నిరుపేద విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలోఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఈ శిక్షణ శిబిరంలో 30మంది విద్యార్థినీ విద్యార్థులకు వేణుగోపాల్‌రెడ్డి ఉచితంగాకిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు



ఇంచార్జి గ్రౌండ్ ఇంచార్జి బాబర్‌సింగ్, వాలీబాల్ కోచ్ టి.జస్రత్‌సింగ్, జరావర్‌సింగ్, టి.హుజూర్‌సింగ్, జోర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## -నాయబ్ తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్

*మిర్యాలగూడ, మే 6 ప్రభాతవార్త*

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి(అర్ఓఅర్-2025) చట్టం అమలులో భాగంగా ఈనెల 3 నుండి 16 వరకు రెవిన్యూ గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలనినాయబ్ తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని కొత్తగూడెంలో అర్ఐ ఠాగూర్‌రామకృష్ణతో కలిసి నిర్వహించిన సదస్సులలో రైతుల నుండి పలు భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. రైతుల సౌకర్యార్థం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు అయన తెలిపారు. ప్రభుత్వమార్గ దర్శకాల మేరకు నిర్వహించే రెవిన్యూ సదస్సులలో రైతులు సమస్యలుంటే నేరుగా



రెవిన్యూ సిబ్బందిని సంప్రదించి తమ సమస్యలకు పరిష్కారం తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వాసవి, సర్వేయర్ ఖాదీర్, జూనియర్ అసిస్టెంట్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సారూను జాతిపితగా గుర్తించాలి

*మిర్యాలగూడ, మే 6 ప్రభాతవార్త*

తెలంగాణ అస్తిత్వం కోసం జరిగిన తెలంగాణ మలి ఉద్యమ కార్యక్రమంలో ప్రధాన భూమిక పోషించిన అచార్య జయశంకర్‌సార్‌ను జాతిపితగా గుర్తించాలని విశ్వబ్రాహ్మణ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి చేర్యాల వెంకటాచారి, జిల్లా స్వర్ణకారుల సంఘం ప్రధానకార్యదర్శి ఇనుగుర్తి గోవర్ధనాచారి, పట్టణ అధ్యక్షులుశిరసనగండ్ల ఈశ్వరాచారి, కార్పెంటర్ల సంఘం అధ్వర్యంలో మల్లిఖార్జునచారిల అధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ అవిర్భావ అవశ్యకతను వివరిస్తూ అయన రూపొందించిన రూట్ మ్యాప్‌తో పాటు తెలంగాణభౌగోళిక, నైసర్గిక అంశాలలో నిధులు నీళ్ల నియామకాలలో



వెనుకబాటును వివరిస్తూ 14 ఏళ్లుగా జరిపిన పోరులో అయన పాత్రఎంతో ముఖ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసచారి, నర్సింగ్ రామాచారి, హనుమాచారి, శ్రీనివాసాచారి, పెద్దయ్య,రవీంద్రచారి, కాంతాచారి, ఉపేంద్రచారి, భీష్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలందరూ బడిలో చేరేలా కృషి

*త్రిపురారం. ప్రభాతవార్త:*

మన ఊరి పిల్లలు మన బడిలోనే చేరేలా ప్రజా భాగస్వామ్యంతో నిర్వహించే ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు కృషి చేద్దామని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. ఈనెల 6 నుండి 13 వరకు నిర్వహించనున్న ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమ ప్రారంభంలో భాగంగా మండలంలోని పెద్దదేవు లపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ సుశిక్షి తులైన ఉపాధ్యాయ బృందం అందించే నాణ్యమైన,మెరుగైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉచితంగా లభిస్తుందని, అదేవిధంగా ఉచిత మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు, ఉచిత పాఠ్య, నోట్ పుస్తకాలు అందించడంతోపాటు, ప్రత్యేక అవసరాల పిల్లల కొరకు భవిత కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల వ్యక్తిగత, మానసిక వికాసానికి దోహద పడే పలు అంశాలను కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో బోధన సామర్థ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరి భాగస్వామ్యంతో ఇంటింటి



ప్రచారంతో పాటు అర్హులైన బడి ఈడు పిల్లలందరినీ ఇంటి వద్దనే నమోదు చేసుకోవాలని, అదేవిధంగా ఈనెల 13న నిర్వహించే సామూహిక అక్షరాభ్యాసాన్ని అందరి సహకారంతో ఉద్యమంలా చేపట్టడం తో పాటు జీరో నమోదు పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని యాజమాన్యాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమాన్ని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ల ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ర్యాలీలు, కరపత్రాలు పంపిణీ తదితర కార్యక్రమాలతో నిర్వహించామన్నారు. రాగడపలో నిర్వహించిన బడిబాట గ్రామసభలో నాయబ్ తహసిల్దార్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. మా జీ వై స్ ఎంపీపీ అవీరేండ్ల మట్టయ్య, మాజీ ఎంపీటీసీ అంబటి రాము, నాయకులు అంబటి సోమయ్య, రాములు, ఉపాధ్యాయులు రామారావు, లక్ష్మ ్మయ్య, గోవర్ధన్ రెడ్డి, సైదులు, మధుసూదన్, జ్యోతి, లక్ష ్మమ్మ, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం

*త్రిపురారం. ప్రభాతవార్త:*

కామారెడ్డి గూడెం ఫీడర్ లైన్ కు తాత్కాలిక మరమ్మతుల్లో భాగంగా పనులు చేపడుతున్నందున ఈనెల 7 నవోదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఆ ఉప కేంద్రం పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం ఏర్పడనున్నట్లు మండల విద్యుత్ ఏఈ ఆడావత్ బాలు తెలిపారు. శుక్రవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ నిడమనూరు మండలం ఎర్రబెల్లి 132/33 ఉప కేంద్రం నుండి కామారెడ్డి గూడెం గ్రామానికి విద్యుత్ ని అందించే ఫీడర్ లైన్ లో లూజు లైన్లకు ఇంటర్ పోల్స్ ఏర్పాటు చేయనున్నందున ఈ అసౌకర్యం దృష్ట్యా గృహ, వాణిజ్య, పరిశ్రమల వినియోగదారులు విద్యుత్ సిబ్బంది, అధికారులకు సహకరించాలన్నారు.

## పార్క్‌లో పర్యావరణ విధ్వంసంపై నిరసన

*మిర్యాలగూడ, మే 6 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్న సుందరయ్యపార్క్‌లో పర్యావరణ విధ్వంసంపైశుక్రవారం సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు, విద్యావేత్త కస్తూరి ప్రభాకర్‌ల అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ సుందర్య పార్క్ అభివృద్ది కొరకు నిరంతరం కృషి చేస్తూ పట్టణ ప్రజలకు మంచి వాతావరణాన్ని కల్పిస్తున్నపార్క్‌లో ప్రకృతికి విఘాదం కలిగిస్తూ పర్యావరణాన్ని పాడు చేస్తున్న పాలకులవిధానాలపై అప్రమత్తంగా ఉంటూ రోడ్లవెంట ఉన్న చెట్లను కాపాడుకోవాలన్నారు. ప్లాస్టిక్ నిర్మూనలకు కృషి చేస్తూ పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా పార్క్ నిర్వాహకులు వెంకటేశ్వర్లును వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, సాగర్, మణికంఠ, తరుణ్, సిందూజ తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ఎంఈఓ లక్ష్మణ్ నాయక్

*వేములపల్లి, జూన్ 06ప్రభాత వార్త*



ప్రభుత్వ పాఠశాలల్లో, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం ఈనెల 6 నుండి 19 వరకు నిర్వహించే ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రజా భాగస్వామ్యంతో ఉద్యమంలా చేపట్టి విజయవంతం చేయాలని, మండల విద్యాధికారిని గురువారం స్థానికంగా బడిబాట కార్యక్రమ షెడ్యూల్ ని విడుదల చేస్తూ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు,యువజన, సామాజిక సేవా కార్యకర్తలతో పాటు మహిళా స్వచ్ఛంద సంస్థలు పాల్గొని ర్యాలీలు నిర్వహించడంతోపాటు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల ప్రాధామ్యాలను వివరిస్తూ విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. అవగాహన ర్యాలీలు నిర్వహించి సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు, డ్రాప్ అవుట్స్ పిల్లలను గుర్తించి అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి బడి వీడు పిల్లలందరినీ బడిలో చేరేలా కృషి చేయాలన్నారు. ముగింపు సందర్భంగా విద్యార్థులకు క్రీడలు నిర్వహించాలన్నారు.

## సబ్ కలెక్టర్ బంగ్లాలో మంటలు

*మిర్యాలగూడ, జూన్ 6 ప్రభాతవార్త :*

మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ లో ఉన్న సబ్ కలెక్టర్ బంగ్లాలో శుక్రవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి స్వల్ప ఆస్తి నష్టం జరిగింది. బంగ్లా సిబ్బంది,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ఆఫీస్ రూమ్ లో ఉదయం ఒక్కసారి గా దట్టమైన పొగలు రావటం గమనించిన సిబ్బంది అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. ఫైర్ అధికారి యాదగిరి సిబ్బంది సురేష్, వినోద్ కుమార్, సురేష్ లతో ఘటన స్థలాని కి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదం సంభవించినట్లు ఫైర్ అధికారి యాదగిరి తెలుపగా, మంటలతో ఏసి, కంప్యూటర్, ప్లాస్టిక్ చైర్లు దగ్ధమయ్యాయి. సుమారు 50 వేల వరకు ఆస్తి నష్టం జరిగింది. ఘటన సమయంలో సబ్ కలెక్టర్ బంగ్లాలో లేరని తెలిపారు


## వైభవోపేతంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం



*హుజూర్ నగర్ టౌన్, జూన్ 06, ప్రభాత వార్త :*
ఇంటింటా శ్రీనివాస కళ్యాణం నిర్వహించే కార్యక్రమం లో భాగంగా శుక్రవారం హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్య సంఘం నాయకుడు, వ్యాపారవేత్త మాజీ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు రాజ్యలక్ష్మి ్మ దంపతుల నివాసంలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణం వేదపండితుల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని శ్రీ ఆంజనే య స్వామి దేవాలయం నుండి స్వామి వార్ల ఉత్సవ మూర్తులను ఊరేగింపు గా మేళతాళాల తో తీసుకువచ్చి అర్చకులు వినోద్ కుమా ర్ ల ఆధ్వర్యంలో వైభవంగా శ్రీనివా సకల్యాణం శాస్రోక్తంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమం లో పట్టణ ప్రము ఖు లు, వాసవి క్లబ్, వనిత క్లబ్ లెజెండ్ల సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భూ సమస్యలపై దరఖాస్తుల సేకరణ నిరంతర ప్రక్రియగా కొనసాగించాలి

*హుజూర్‌నగర్ రూరల్,జూన్6,ప్రభాతవార్త:*



భూభారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ సదస్సు లలో స్వీకరిస్తున్న దరఖాస్తుల ప్రక్రియ ను నిరంతరం కొనసాగించాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సే న్ కోరారు .శుక్రవారం అమరవరం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు లో పాల్గొని హుస్సే న్ మాట్లాడుతూ కొందరు రైతులు రెవిన్యూ సదస్సు లలో సమయానికి దరఖాస్తులు ఇవ్వలేక పోయారని అలాంటి వారి కోసం రెవెన్యూ సదస్సు లు పూర్తిచేసుకున్న గ్రామాలలో కూడ రైతులు భూ సమస్యలపై ఇచ్చే దరఖాస్తులను స్వీకరించేందుకు మరో అవకాశం ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రైతుల తో కలిసి తహసిల్దార్ నాగార్జున రెడ్డి కి వినతి పత్రం అందించారు . ఈ కార్యక్రమంలో బాల సైదులు ,వీరస్వామి ,నాగమణి, రాములు ,సైదులు, పాల్గొన్నారు .

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన శ్రీనివాస్

*రాజపేట, జూన్ 6 ప్రభాతవా ర్త*



రాజపేట మండల కేంద్రంలోని మహిమాన్విత, అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం (మఠం) ను శుక్రవారం ఏకాదశి పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఓబిసి మోర్చా ఎగ్జిక్యూటివ్ శ్రీనివాసు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు, వంశపారంపర్య పురోహితులు మఠంల సత్యనారాయణ దాస్ మహంత్, మఠంల రామేశ్వర్ దాస్ మహంత్, అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ లు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు చేసిన సందర్భంగా అష్టోత్తర గోత్రనామార్చనలతో పూజలు గావించారు. వేద ఆశీర్వచనం చేసిన అర్చకులు శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి ప్రత్యేక శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటివ్ శ్రీనివాసును మాజీ పాల సొసైటీ చైర్మన్ గాండ్ల నర్సింగరావు,ఇమ్మడి శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ తదితరులు స్వాగతం పలికి కృతజ్ఞతలు చెప్పారు.

## తడి చెత్త పొడి చెత్త పై అవగాహన



*నేరేడుచర్ల జూన్ 6 ప్రభాతవార్త*
మున్సిపాలిటీలలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక 14, 15వ వార్డులలో తడి చెత్త పొడి చెత్త . ఎరువు తయారీ విధానంపై ర్యాలీ తీసి వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ వార్డులలో మురుగు కాల్వలు పూడికలు తీసి నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు ఏర్పాటు చేయుటకు సర్వే నిర్వహించారు ,ఈకార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు ,ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘసభ్యులు పాల్గొన్నారు

## బక్రీద్ పండుగ ప్రార్థనల ఏర్పాట్ల పరిశీలన



*హుజూర్ నగర్ టౌన్, జూన్ 06, ప్రభాతవార్త :*
హుజూర్ నగర్ పట్టణంలోని లింగగిరి రోడ్ లో గల ఈద్గా వద్ద శనివారం జరిగే బక్రిద్ పండుగ నమాజ్ ప్రార్థన ఏర్పాట్లను పట్టణ ముస్లిం నాయకులు, మాజీ మజీద్ కమిటీ అధ్యక్షులు ఎస్కే మన్సూర్ అలీ, ఎండి అజీజ్ పాష, అబ్దుల్ మజీద్, ఎస్కే బిక్కన్ సాబ్ లు శుక్ర వారం పరిశీలించారు. ప్రతి ఏడాది ముస్లింల కు అతి ముఖ్య మైన పండుగల లో రంజాన్ తర్వాత వచ్చే బక్రీదు (ఈదుల్ అజ్ హా) పండుగని తెలిపారు. బక్రీదు పండుగ ప్రత్యేక ప్రార్థనలకు పట్టణంలోని ఈద్గా కు నియోజకవర్గ వ్యాప్తంగా ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున హాజరవుతారని ఈ సందర్భంలో వారికి అసౌకర్యం కలగకుండా పోలీస్, మున్సిపల్ అధికారుల సహాయంతో వాహనాల పార్కింగ్ స్థలం ఏర్పాటు, త్రాగు నీటి వసతి సౌకర్యంతో పాటు ఎండ వేడి నుంచి కాపాడేందుకు టెంట్లు, షామియానాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. హుజూర్ నగర్ లోని ఈద్గాలో బక్రీదు పండుగ ప్రత్యేక నమాజు ప్రార్థన కార్యక్రమం శనివారం ఉదయం 9 గంటలకు నిర్వహించబడుతుందని ఈ సందర్భంగా ముస్లిం మత పెద్ద ముఫ్తి మహమ్మద్ గౌసుద్దీన్ తెలిపారు. హుజూర్ నగర్ పట్టణం తో పాటు సమీప గ్రామాల ముస్లింలు సమయ పాలన పాటించి బక్రీదు పం డుగ నమాజ్ కు హాజరు కావాలని కోరారు

## భూ సమస్యల పరిష్కారానికే భూభారతి రెవెన్యూ సదస్సులు.



*.పాలకవీడు జూన్ 6 ప్రమాద వార్త*
భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సు లు నిర్వహిస్తుందని పాలకవీడు తహసిల్దార్ కమలాకర్ అన్నారు. శుక్రవారం పాలక వీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామంలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను , రైతుల సందేహాలను వివరించి నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సు లు .. పాలక వీడు మండలం లో జూన్ 20 వరకు గ్రామ గ్రామాన సదస్సు లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు, కూరపాటి శ్రీనివాసరావు, శ్రీకాంత్ శేషు, ఇటుకల శేఖర్, మండల అధికారులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.




## నేరేడుచర్లలో బడిబాట



*నేరేడుచర్ల జూన్ 6 ప్రభాతవార్త*
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షతన పాఠశాలలో సమన్వయ సమావేశం. ర్యాలీ నిర్వహించారు, తాహసిల్దార్ సురగిసైదులు, ఏఏపిసి సభ్యులు కొణతం చిన్న వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కమిటీ సభ్యు డు ధనుంజయ నాయుడు, సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే విలువలతో కూడిననాణ్యమైన విద్యబోధించబ డుతుందని,అనుభవజ్ఞులు అంకితభావం కలిగిన ఉపాధ్యాయుల బోధన, క్రమశిక్షణ, క్రీడలు, సాంస్కృతిక అంశాలయందు అత్యుత్తమ శిక్షణ అందిస్తున్నారని పేర్కొన్నారు, ప్రభుత్వం అనేక వసతులు సదుపాయాలు విద్యార్థులకు కల్పిస్తుందని తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. పట్టణ ప్రధాన వీధుల్లో బడిబాట భారీర్యాలీ నిర్వహించారు,ప్రముఖ డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ బృందం నిర్వహించిన డప్పుకళాప్రదర్శన అందరి నిఅలరించింది, ఈ కార్యక్రమంలో వాసా కరుణాకర్. చిలక రాజు శ్రీను. ఉపాధ్యాయులు. సమ భావన సంఘం బృందం. అంగన్వాడీ టీచర్లు. మెప్మా ఆర్ పి లు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

*నేరేడుచర్ల జూన్ 6 ప్రభాతవార్త*



ఈనెల 8వ తేదీన సూర్యాపేట లో నిర్వహిం చనున్న సిపిఐ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని ఆపార్టీ కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు, శుక్రవారం బోడలదిన్నె లో మహాసభల కరపత్రాలు విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ శ్రమజీవులు హక్కుల కోసం పుట్టిందే ఎర్రజెండా అన్నారు. ే రోజుకు ఎనిమిది గంటల పని విధానాన్ని తీసుకువచ్చి కార్మికులకు 44 చట్టాలను సాధించిన ఎర్రజెండా, కార్మిక కర్షక రైతాంగ యువజన విద్యార్థి మహిళా హక్కులకై నిరంతరం పోరాడుతుందని దేశంలో రాష్ట్రంలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శ్రమజీవులు కూడగొట్టి ఉద్యమాల బాట పట్టిస్తున్నామ న్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కత్తి శ్రీనివాసరెడ్డి ,సింహాద్రి చిలక రాజు శ్రీను, కత్తి కుమార్ రెడ్డి,టి శివ కోటిరెడ్డి,వెంకన్న పాల్గొన్నారు

## బీసీ సంక్షేమ సంఘం 3వ వార్డ్ అధ్యక్షుడిగా వట్టికూటి



*హుజూర్ నగర్ టౌన్, జూన్ 6, ప్రభాతవార్త :*
జాతీయ బీసీ సంక్షేమ సంఘం 3వ వార్డు అధ్యక్షుడిగా వట్టికూ టి శ్రీనివాస్ గౌడ్‌ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజక వర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివా సరావు శుక్రవారం నియామక పత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఎత్తివేయాలని 10 శాతం ఉన్న ఓసీలలో ఆర్థికంగా వెనుకబడిన వారు ఐదు శాతం మాత్రమే ఉంటారని, ఐదు శాతం ఉన్నవారికి 10 శాతం రిజర్వేషన్, 56!! ఉన్న బీసీలకు 27!! రిజర్వేషన్ ఇవ్వటం తో బీసీలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండల గ్రామ శాఖల కమిటీలను ఏర్పాటు చేసి బీసీ హక్కుల సాధనకు ఉద్యమంతో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవింద రావు, గడ్డం అంజి యాదవ్, రాయల వెంకటేశ్వర్లు, కాలువ వెంకటేశ్వరరావు, కడియాల అశోక్, కొత్తూరి బ్రహ్మాచారి, బండి నాగేశ్వరరావు, శెట్టి శ్రీనివాస్, వేముల అఖిల్, కర్నే కృష్ణ, గంజి శివ, అనీఫ్, ఉప్పతల లక్ష్మణ్, కొట్టు శేఖర్, ఓరుగంటి మధు, పాల్గొన్నారు.

## నిర్బంధ పాలన చేయడం అప్రజాస్వామ్యం



*రాజపేట, జూన్ 6 ప్రభాతవార్త*

ప్రజల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్దామని టిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రయత్నాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని బిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ విమర్శించారు. శుక్రవారం రాజపేట పోలీసులు ముఖ్యమంత్రి సమావేశానికి ముందస్తు అరెస్టులు చేసి వలిగొండ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రజల గొంతును వినిపించేందుకు ప్రయత్నం చేస్తున్న టిఆర్ఎస్ పార్టీని గొంతు నొక్కడం న్యాయం కాదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రామిరెడ్డి, టిఆర్ఎస్ యువజన సంఘం మండల అధ్యక్షుడు పల్లె సంతోష్ కుమార్, తాజా మాజీ సర్పంచులు గోపి, పంబ కర్ణాకర్, భాస్కర్ ఎర్రగోకుల జస్వంత్, పల్లె ప్రవీణ్ కనకయ్య తదితరులున్నారు.

## రఘునాథపురాన్ని మండలం గా ప్రకటించాలి

*రాజాపేట జూన్ 6 ప్రభాతవార్త*

రఘునాథపురం గ్రామాన్ని మండలం గా ప్రకటిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ముఖ్యమంత్రి సభకు వెళ్లేందుకు ప్రయత్నించిన తమను పోలీసులు అరెస్టు చేశారని ఇది న్యాయం కాదని రాజపేట మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పల్లె ప్రవీణ్ అన్నారు. శుక్రవారం ఆయనతో పాటు బిజెపి మండల నాయకులు భోగపాండు లని పోలీసులు ముందస్తు అరెస్టు చేసిన సందర్భంగా మాట్లాడారు. అనంతరం వారిని వలిగొండ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ఘనంగా ఎమ్మెల్యే ఐలయ్య జన్మదిన వేడుకలు



*రాజాపేట జూన్ 6 ప్రభాతవార్త*

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలను శుక్రవారం అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి బాణా సంచాలు కాల్చి పేదలకు చీరల పంపిణీ చేశారు. స్వీట్లు పంపిణీ చేపట్టారు. గాంధీ విగ్రహం వద్ద నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర రైతుబిభాగం ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, నమిల కేదారి గౌడ్, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ కాలే సుమలత ఉప్పలయ్య, తాజా మాజీ సర్పంచ్ ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, రేగు సిద్ధులు, కనకయ్య, రాంజీ నాయక్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్ పాల్గొన్నారు. పుట్టగూడెంలో బీర్ల ఐలయ్య 50 వ జన్మదిన వేడుకలు జరిగాయి. ఐలయ్య కి మంత్రి పదవి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. రేణికుంట గ్రామంలో ఐలయ్య జన్మదిన వేడుకల్లో పార్టీ నాయకులు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ సెక్రెటరీ ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు టీచర్స్ పాల్గొన్నారు. పంచాయతీ ఉద్యోగులందరికీ చీరల పంపిణీ ఽచేపట్టారు. ప్రాథమిక చికిత్స కేంద్రానికి స్థానిక మాజీ ఎంపీటీసీ బొద్దుల మోనిక నగేష్ కుమార్ నేబిలైజర్ మిషన్, బీపీ చెకింగ్ మిషన్, వెయిట్ చెకింగ్ మిషన్, డొనేట్ చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్ కుమార్ రేణికుంట పాల సంఘం చైర్మన్లు కోరే వీరయ్య, పోసుగొండ దశరథ, బుడిగే నరసయ్య, నాగపురి భాస్కర్, కోరే మల్లయ్య, కృష్ణ, బొద్దుల స్వామి, చిన్న బాల నరసయ్య, కొక్కొండ సిద్ధులు ,రావుల హరిబాబు, బూర్గు రవీందర్ రెడ్డి, పోసుగొండ బాలయ్య, రాములు,బాబు, బాలరాజు, మధు, దయ్యాల రాజశేఖర్, బండి శేఖర్ ,రంగ లక్ష్మణ్, ఆడేపు దశరథ ,కొండా అశోక్, బొమ్మ జనార్ధన్, గంధమల్ల రాజయ్య, రంగ ప్రశాంత్, బుడిగె సాయి తదితరులు పాల్గొన్నారు

## సిహెచ్ ని సందర్శించిన కాయకల్ప టీం.

*...ఆలేరు జూన్ 6 ప్రభాతవార్త*

ఆలేరు సామాజిక ఆరోగ్య కేంద్రం ను కాయకల్ప బృందం శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలన చేసి, రోగుల సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బృందం కు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో సిహెచ్ సీ సూపర్డెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్, స్టాఫ్ నర్స్ లు ఊర్మిళ, మంజుల,సమీరా, జూనియర్ అసిస్టెంట్ జయమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మారెడ్డి, ఆరోగ్య మిత్ర మొగుల గాని కాటంరాజు తదితరులు పాల్గొన్నారు.

## దైవచింతలతోనే మానసిక ప్రశాంతత..

*..ఆలేరు జూన్ 6 ప్రభాతవా ర్త*



దైవచింతలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. ఆలేరు దుర్గామాత పదవ వార్షికోత్సవం వేడుకలు పురస్కరించుకొని, శుక్రవారం హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ. ఆలేరు పట్టణ ప్రజల కు దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండి సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొలుపుల హరినాథ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బేతి రాములు, మాజీ వార్డు సభ్యులు జింకల రామకృష్ణ యాదవ్, పాసికంటి శ్రీనివాస్, పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుతాటి అంజన్ కుమార్, బిక్షమయ్య గౌడ్ యువసేన అధ్యక్షులు ఎండి గోరెమియ, ఎండి ఫయాజ్, మోర్చాల సంతోష్ రెడ్డి, గంగాధరి సుధీర్, కాసుల శశి ప్రీతం తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారి జగదీష్ జై శ్రీ దంపతుల ప్రత్యేక పూజలు

*రాజాపేట, జూన్ 6 ప్రభాతవా ర్త*

రాజాపేటకి చెందిన ప్రముఖ వ్యాపారి మార్త జగదీశ్వర్ జయశ్రీ దంపతుల వివాహ దినోత్సవము పురస్కరించుకొని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. పలువురు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ నిర్వహణ పూజల కోసం 20 సంవత్సరాలుగా ఎవరూ చేయని ఎనలేని సేవలందిస్తూ, ఆలయ అభివృద్ధికి కృషి చేశారని పలువురు తమ వివాహ శుభాకాంక్షల్లో పేర్కొన్నారు.

## నగర సంకీర్తనలతో పెరుగుతున్న భక్తి భావం



*రాజాపేట, జూన్ 6 ప్రభాతవా ర్త*

ఏకాదశి పర్వదినం సందర్భంగా శుక్రవారం రఘునాథపురం, కాల్వపల్లి, చల్లూరు, రాజాపేట గ్రామాలలో నగర సంకీర్తన భక్తీ శ్రద్దలతో నిర్వహించారు. మర్కుక్ శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ నేతృత్వంలో శుక్ర వారం నగర సంకీర్తన జరిగింది. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రధాన వీధుల గుండా నగర సంకీర్తన జరిగింది. శివాలయము, భక్త మార్కండేయ స్వామి వారి ఆలయము, సంగమేశ్వరాలయము, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, పుట్ట హనుమాన్, అభయాంజనేయ స్వామి వారి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం లను దర్శించుకొని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ భక్తులకు గోత్రనామార్చనలు నిర్వహించారు. భావానం దాష్టకాన్ని పఠించారు. ఈ కార్యక్రమంలో నాళ్ల శేఖర్, బిర్రు శ్రీనివాసులు,



ఉప్పల రమేష్, తదితరులు ఉన్నారు.

## పేదలకు అందుబాటులో ఫీజులు..

*౨ రాజపేట, జూన్ 6 ప్రభాతవా ర్త*

పేదలకు అందుబాటులో ఫీజులు ఉండడంతో పాటు ప్రతినెల తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి అవసరమైన సలహాలు సూచనలు స్వీకరించి అమలు చేస్తామని రెయిన్ బో పాఠశాల యాజమాన్యం తెలిపారు. శుక్రవారం రెయిన్ బో ప్రాథమికోన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియంను ప్రారంభిస్తున్న చలివేదుల రాజేశ్వర శర్మ సరస్వతి అమ్మవారికి యాజమాన్యం కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేశారు. పిల్లలకి ఇంగ్లీష్ మీడియం బోధన అనుకూలమైన ఫీజులతో చేస్తామన్నారు. కేరళ టీచర్ల చే బోధన, అనుభవజ్ఞులైన శ్రద్ధ గల ఉపాధ్యాయులు, కంప్యూటర్ విద్య, విశాలమైన తరగతి గదులు, సృజనాత్మకత, ఆవిష్కరణలపై దృష్టి, స్పోకెన్ ఇంగ్లీష్ కోసం ప్రత్యేక తరగతులు, క్రీడలు విద్యేతర కార్యకలాపాల నిర్వహణ, వ్యక్తిత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రతినెల తల్లిదండ్రులతో సమావేశాలు, రవాణా సదుపాయం ఇలాంటి కార్యక్రమాలతో ముందుకెళుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అరవింద్, పునరాజ్ సింగ్, కపిల్, సిల్వేరు శేఖర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పలువురు గ్రామ పెద్దలు, యువకులు, తాజా మాజీ సర్పంచ్ ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, శ్రీ

# యాదగిరి గుట్ట వార్త



## ముందస్తు అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

*తుర్కపల్లి ,జూన్ 6 ప్రభాతవార్త*



ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి, బీఆర్ఎస్ నాయకులు అన్నారు. గురువారం తిరుమలాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఉన్నందున బిజెపి బీఆర్ఎస్ నాయకులు ,బస్వాపూర్ ప్రాజెక్టు ఆరుగురు నిర్వాసితులను ముందస్తు అరెస్టు చేసి తుర్కపల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు. తుర్కపల్లి పోలీస్ స్టేషన్ నుండి వలిగొండ పోలీస్ స్టేషన్ కు మార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేయాలని, మాజీ సర్పంచులు చేస్తున్న నిరసనతో బహిరంగ సభకు అడ్డుకుంటామని అనడంతో ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నియంత పాలన కొనసాగిస్తుందని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ ,మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పలుగుల నవీన్ కుమార్, మాజీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీ ్మనారాయణ గౌడ్, మాజీ సర్పంచులు ఇమ్మడి మల్లప్ప, జక్కుల వెంకటేష్ ,మేకల బాలకృష్ణ ,సురేష్ నాయక్, రాజారాం నాయక్, పసుపుల కనకరాజు, బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా ఐలయ్య జన్మదిన వేడుకలు

తుర్కపల్లి ,జూన్ 6 ప్రభాత వాత్తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లను పంపిణీ చేశారు .అనంతరం ఆయన జన్మదినం సందర్భంగా అన్ని గ్రామాల్లో ఎమ్మెల్యే సహకారంతో పారిశుద్ధ్య కార్మికులకు, గ్రామపంచాయతీ సిబ్బందికి, అంగన్వాడీ టీచర్లకు, ఆశా వర్కర్లకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కల్లుగీత కార్మిక సంఘం నాయకులను ముందస్తు అరెస్టు

*ఆలేరు జూన్ 6 ప్రభాతవార్త*



ఆ్తలేరు నియోజకవర్గంలో నేడు సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు.ఇందులో భాగంగా కల్లుగీత కార్మిక సంఘం నాయకులను ముందస్తుగా పోలీసు అరెస్ట్ చెశారు. అరెస్ట్ అయిన వారిలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు బైరి.మహేందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని,.యాదాద్రి జిల్లా లో పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియా బాధితులకు అందించాలని, ప్రతి గీత కార్మికుడికి సేఫ్టీ మోకులు అందించాలని, ప్రతి గీత కార్మికుడికీ 4000రూ.5లక్షల వచ్చేలా గీతన్న భీమా పథకం వర్తింపజేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చెశారు.. అరెస్టు అయినవారు కొలనుపాక గౌడ సంఘం అధ్యక్షులు మాసాపేట రాజు , మాజీ అధ్యక్షుడు భీమగాని నర్సింలు , బైరి.కాలేందర్, ,దూడల.సాగర్ ,ఈరసారపు.ఆంజనేయులు ,మిట్టపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేడ్ స్కూల్ ను ఆలేరుకు కేటాయించాలి

*...ఆలేరు జూన్ 6 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 200 కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేడ్ స్కూల్ ను నియోజకవర్గ కేంద్రమైన ఆలేరులో ఏర్పాటు చేయాలని ఆలేరు పట్టణ మాజీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తుర్కపల్లి మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తున్న ఇంటిగ్రేట్ స్కూలు రైల్వే, హైవే సదుపాయాలు ఉన్న ఆలేరు మండలంలో నిర్మించాలని యాదగిరిగుట్టలో వద్దని ఆయన కోరారు.

# అమ్మ మాట అంగన్వాడిబాట

సూర్యాపేట టౌన్, జూన్ 06, ప్రభాతవార్త:

అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 16వ వార్డు రామకృష్ణ స్కూల్ సెంటర్ పరిధిలో ఇంటింటికి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి అంగన్వాడి టీచర్ సంధినేని సృజన మాట్లాడుతూ అంగన్వాడీ బడి అమ్మఒడి లాంటిదని చెప్పారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లల అభివృద్ధికి అందించే సదుపాయాలు ప్రభుత్వం చాలా రకాలుగా అందిస్తుందని వివరించారు. చిన్నారులు నేర్చుకోవడానికి అనువైన వాతావరణం ఉంటుందని, పిల్లలను ప్రేమగా, జాగ్రత్తగా చూసుకునే టీచర్, ఆయమ్మ అనునిత్యం వారితోనే ఉంటారని వెల్లడించారు. ఆటపాటలతో నేర్చు కునేందుకు రకరకాల ఆట వస్తువులు ఉంటాయని, ఇంగ్లీషు, తెలుగు రైమ్స్, కథలు, పాటలు, సృజనాత్మకత కృత్యాలు, చదవడానికి, వ్రాయడానికి కావలసిన నైపుణ్యాల పై ప్రత్యేక శ్రద్ధ చూపించడం జరుగుతుందన్నారు. గణితం నేర్చుకోవడానికి కావలసిన నైపుణ్యాలు చాలా చక్కగా వివరిస్తామని




తెలిపారు. పిల్లలు ప్రగతిని తెలియజేసే పేరెంటు టీచర్ సమావేశాలు నిర్వహిస్తామని, అనగనగా సినిమాలో చూపిన విధంగా ఆటపాటలతో కూడిన విద్యతోపాటు పిల్లల ఆరోగ్యం కొరకు ప్రతిరోజు పిల్లలకు ఉచితంగా ప్రొద్దున గుడ్డు, మధ్యాహ్నం భోజనం,సాయంత్రం స్నాక్స్ అందజేస్తాం అని వివరించారు. ఇంకా ఈ ర్యాలీలో అంగన్వాడి టీచర్ ఆయమ్మ, చిన్నారు ల తల్లులు పాల్గొన్నారు. భూక్య నందిని వాళ్ళ పాపకు సామూహిక అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు.

# నూతన టెక్నాలజీ ఆధునిక డిజైన్లతో ఇంటి నిర్మాణం

సూర్యాపేట టౌన్, జూన్ 06, ప్రభాతవార్త:

ఇల్లు నిర్మించేటప్పుడు నూతన టెక్నాలజీ, ఆధునిక డిజైన్‌లు తప్పనిసరి అవుతున్నాయని, ప్రజలు ఇప్పుడు హైదరాబాదుకు వెళ్లకుండానే సూర్యాపేటలోనే నాణ్యమైన ఆర్కిటెక్చర్ సేవలు పొందగలరని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ప్రక్కన మాజీ కౌన్సిలర్ గుణగంటి వంశీ స్థాపించిన వంశీ బిల్డింగ్ డిజైనర్స్ అండ్ ప్లానర్స్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఇళ్ల నిర్మాణాల్లో నూతన ఆవిష్కరణలు మొదలైన తరుణంలో.. సౌందర్యంతో పాటు టెక్నాలజీ సమ్మేళనంతో కూడిన డిజైన్‌లు ఇప్పుడు జిల్లా కేంద్రంలో అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.ఇల్లు నిర్మించాలంటే అందులో సాంకేతికత, ఆధునికత, ఆకర్షణ కలగాలంటే ఆర్కిటెక్ డిజైన్స్ తప్పనిసరిగా హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే స్థానికంగానే నాణ్యమైన డిజైన్లు, ప్లాన్లు లభించనున్నాయని ఇది పట్టణ అభివృద్ధిలో ఒక భాగంగా కొనసాగుతుందని వివరించారు.పట్టణ వాసులు నూతన ఆర్కిటెక్ డిజైన్లు, ప్లాన్లు పొందే వీలుగా పట్టణంలో షాపు ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా



ఇంటి నిర్మాణాల్లో నూతన ఆవిష్కరణలు అవసరమని, ఈ దిశగా ఆర్కిటెక్చర్ డిజైన్స్ కీలకపాత్ర పోషిస్తాయని చెప్పారు.పట్టణ అభివృద్ధికి గుణగంటి వంశీ గతంలో కౌన్సిలర్‌గా సేవలు అందించారని కొనియాడారు. ఇప్పుడు నిర్మాణ రంగంలో అడుగుపెట్టి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు. పట్టణ వాస్తవిక అవసరాలను తెలుసుకొని నాణ్యతతో కూడిన నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్, టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్, మాజీ కౌన్సిలర్లు గుణగంటి రాములు, యం.డి. షఫీ ఉల్లా, గండూరి రమేష్, కట్కూరి కార్తీక్, ఆరే సురేష్ రెడ్డి, గుణగంటి సతీష్, పలువురు ఆర్కిటెక్టు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్తను సెగ్రిగేషన్ చేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలి



సూర్యాపేట టౌన్, జూన్ 06, ప్రభాతవార్త:

100 రోజుల ప్రణాళిక లో భాగంగా 5వరోజు సూర్యాపేట పట్టణంలోని వార్డు నెంబర్ 5దురాజ్ పల్లి నందు జరిగిన అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి .శ్రీనివాస్ ,అధికారులు,సిబ్బంది పాల్గొని తడిపొడి చెత్త ను సెగ్రిగేషన్ చేసి (వేరుచేయు విధానము) పై గృహ యజమానులకు ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగు ఆయిన సౌకర్యాలు కల్పించుటకు గాను 100 రోజుల ప్రణాళిక ను అమలు చేస్తున్నది అని ఇట్టి ప్రణాళికలో భాగంగా నిర్దేశించిన అంశంల పై ప్రజలకు అవగాహన కల్పించుట జరుగుతుంది అన్నారు ... 5వ రోజు కార్యక్రమంలో భాగంగా విధులలో సంచరించు కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని చిన్న పిల్లలను కుక్కలకు దూరంగా ఉండేలా చూడాలి అన్నారు..పెంపుడు కుక్కలకు టీకా లు వేయించాలి అన్నారు,వార్డు లలో నీటి సరఫరా కు సంబంధించి క్లోరినేషన్ టెస్ట్ లు చేయడం జరిగింది,వార్డ్ లో నిరుపేద మహిళలను గుర్తించి స్వయం సహాయక సంఘము చేయుటకు ప్రతి పాధించ నయినది..స్ట్రీట్ వెండర్ సంఘాలు చేయుటకు సర్వే చేయుట జరిగింది.వార్డు లో వ్యాపారాలు చేయు వాటిని గుర్తించుట జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీ.ఇ.సత్యారావు,సానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్లశ్రీని యాదగిరి,టిఎంసి శ్వేత,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్, 5వ వార్డు అధికారి భూతం మహేష్ , సీవోలు ,ఆర్పీలు మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# చెక్కు పంపిణీ చేస్తున్న ఎస్పీ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

తిరుమలగిరి పోలీస్ స్టేషన్ లోపని చేస్తూ మరణించిన హెడ్ కానిస్టేబుల్ రమేష్ కుటుంబానికి 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్ ను శుక్రవారం జిల్లా ఎస్పీ నరసింహ జిల్లా పోలీస్ కార్యాలయం లో అందించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పోలీసు లకు ప్రత్యేక సాలరీ ప్యాకేజీ ఇవ్వడం జరిగినది. పోలీసు సిబ్బంది సాధారణ మరణం సంభవిస్తే ఈ పోలీస్ సాలరీ ప్యాకేజ్ అకౌంట్ ద్వారా 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ అందిస్తుంది. ఈ స్కీం ద్వారా శుక్రవారం రమేష్ కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల చెక్కు అందజేయడం జరిగినది అని, ఈ స్కీం పోలీసు కుటుంబాలకు ఎంతగానో ఆర్థిక బాసట నిలుస్తుంది అని ఎస్పీ అన్నారు. ప్రమాదం వల్ల మరణిస్తే సిబ్బంది కుటుంబానికి 1 కోటి రూపాయల ఇన్సురెన్స్ ఈ ప్యాకేజీ నందు ఉండనున్నారు.సిబ్బంది అందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలి, ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ స్కీం ను రూపొందించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పి రవిందర్ రెడ్డి, ఏవో మంజు భార్గవి, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్, మహిళా ఎస్సై మోనిక, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూర్యాపేట రీజినల్ మేనేజర్ అనిల్ కుమార్, చీఫ్ మేనేజర్ విద్యాసాగర్, చీఫ్ మేనేజర్ మోహన్ కుమార్, సిబ్బంది ఉన్నారు.






# ఉచిత యోగ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట టౌన్, జూన్ 06, ప్రభాతవార్త:



జూన్ 9 నుండి 21 వరకు అంతర్జాతీయ యోగా దినోత్సవం వరకు ఉదయము ,సాయంత్రం రెండు బ్యాచ్ లు గా ఉచిత యోగ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రం యోగా గురువు చాడ పాపిరెడ్డి తెలిపారు. శుక్రవారం సంఘ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 5:30 నుండి 6:45 వరకు నిర్మల హాస్పిటల్ రోడ్డు కవి సాగర్ హాస్పిటల్ ప్రక్క బజారులో, సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల 15 నిమిషాల వరకు బ్రాహ్మణ కళ్యాణ మండపం నందు ఈ యోగా శిక్షణ క్లాసులు నిర్వహిస్తున్నందున సూర్యాపేట పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. యోగా శిక్షణ ద్వారా బిపి ,డయాబెటిస్ నడుమునొప్పి, వెన్నునొప్పి, సయాటికా, మోకాళ్ళ నొప్పులు, మెడ నొప్పి, తలనొప్పి మైగ్రేన్, థైరాయిడ్, ఓ బి సి టి మొదలగు వ్యాధులు, మానసిక సంబంధమైన వ్యాధులు, మహిళలకు రుతు సంబంధిత వ్యాధులు యోగ వల్ల నివారణ అగును అని తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా యోగా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరములకు చాడపాపిరెడ్డి 9849804626 సంప్రదించాలన్నారు.

# చెన్నకేశవస్వామికి పుష్పాలంకరణ సేవ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామికి శుక్రవారం సందర్భంగా అర్చకుడు ముడుంబై రఘువరన్ ఆచార్యులు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు.ఆలయంలో స్వామికి శుక్రవారం విశేషంగా అలంకరణ కుంకుమార్చనలు చేసి తీర్థ ప్రసాదాలు అంద జేస్తార ు.అర్చకుడు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో భక్తుల సహకారం అందించాలని విశేష పూజల సందర్భాలలో ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉమ్మెంతల హరిప్రసాద్, చైర్మెన్ గుకంటి రాజబాబు, భక్తులు సోమగాని లింగస్వామి అర్చన, ముదుంబై సారిక, గుజ్జ శ్రీదేవి, గవ్వ విజయలక్ష్మి, మెరెడ్డి సువర్ణ,గవ్వ అహల్య,అంకం భిక్షం మల్లీశ్వరి తదితర భక్తులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ జిల్లాలోని ముస్లిం సోదరి, సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పరిధిలోని ఈద్గలు, మసీద్ ల వద్ద రక్షణ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు.నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రధాన చౌరస్తాలో పోలీసు పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలందరు సోదర భావంతో పండగలు సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు. సామాజిక మధ్యమాలు ఫేస్బుక్, వాట్సప్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ మొదలగు వాటిలో ఇతరులను కించపరిచే విధంగా పోస్టులు చేయరాదని ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా పోస్టులు పెట్టరాదు అని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియా పై పోలీసు వారి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని ఎవరైనా అనుచిత పోస్టులు పెడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. శాంతి భద్రతలు పరిరక్షి ంచడంలో పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి ( ఆర్ ఓ ఆర్ 2025 ) చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గాజుల ప్రమీల అన్నారు. ఈనెల 3 నుండి 16 వరకు రెవెన్యూ గ్రామాలలో నిర్వహిస్తు న్న రెవె న్యూ సదస్సులలో భాగంగా శుక్రవారం మండలంలోని కంపాలపల్లి, రాగడప గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులలో తహసిల్దార్ గాజుల ప్రమీల తో పాటు, నాయబ్ తహసిల్దార్ శ్రీదేవిలా ఆధ్వర్యంలోని అధికారుల బృందాలు పలు రకాల రెవెన్యూ సర్వీసులపై రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న రెవెన్యూ, భూ సమస్యల పరిష్కారం కొరకు సవరించిన నూతన చట్టం ద్వారా అధికారాల వికేంద్రీకరణతో ప్రభుత్వం మార్గదర్శకాలు మేరకు ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. రెవెన్యూ,



భూ సమస్యల పై రైతులు నేరుగా తమను సంప్రదించి పరిష్కరించుకోవాలన్నారు. ఈ సదస్సులలో (127) దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు గుండెబోయిన సైదులు యాదవ్, జి. సంతోష, సీనియర్ అసిస్టెంట్ కల్పన, సిబ్బంది లక్షి ్మ, కోడి రెక్క సంపత్, రమేష్, ముత్యమమ్మ, అనిత, రేణుక మహేష్, అనిల్ న్నారు.

## ముస్లిం సోదరులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండ చూడాలి

సూర్యాపేట టౌన్, జూన్, 06, ప్రభాతవార్త:

శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జనగాం రోడ్డు కు వెళ్లే సమీపంలో బక్రీద్ సందర్భంగా ఈద్గాలో జరిగే ఏర్పాట్లను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిఅనంతరం ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల కోసం ఈద్గాకు వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు,ఏఐసీసీ సభ్యులు ..రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సూచన మేరకు ముస్లిం మత పెద్దల సలహాలతో రూట్ మ్యాప్ ఏర్పాటు చేశారు అని అన్నారు.ఈ యొక్క రూట్ మ్యాప్ సూర్యాపేట పట్టణం నుంచి పొట్టి శ్రీరాములు సెంటర్, పోస్ట్ ఆఫీస్, కోర్టు చౌరస్తా, ఎస్వీ కాలేజ్ గుండా ఈద్గాకు వెళ్లి ప్రార్థన అనంతరం అంజనీపురి కాలువ నుండి తిరిగి వెళ్లాలని



తెలిపారు.ఈద్గాకు వెళ్లే మార్గాలను,ఈద్గాను పరిశీలించి ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని పోలీసు వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ కౌన్సిలర్ అనంతుల యాదగిరి గౌడ్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు...

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన

మేళ్లచెరువు జూన్ 6 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సారధ్యంలో బడిబాట కార్యక్రమాలను నిర్వహించారు. ప్రభుత ్వ పాఠశాలల్లో ఉన్నత విద్యావంతులైన అనుభవం గల ఉపాధ్యాయులచే విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని, మన రామాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఒక ్క రూపాయి కూడా ఆర్థికభారం లేకుండా, ఫీజులు లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేస్తున్నామని, ఉచితంగా భోజనం, పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, యూనిఫాం, ఏకరూప దుస్తులు విదా ్యర్థులందరికీ అందిస్తున్నామని, తల్లిదం డ్రులంతాతమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, అన్ని పురవీధులలో, ఇండ్లల్లో వివరించారు. ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు భూక్య రాములు నాయక్,గంధం రంగారావు,కొట్టె




రవీందర్‌రావు,పిన్ని మధు,బొగా ్గరపు మదన్‌మోహనగుప్త,అర్వపల్లి హనుమంతరావు,ఉయ్యాల నాగేశ్వరరావు,ఎం.భాస్కర్‌రావు,బాలాజీ,పి.శ్రీనివాసరావు,కె.చంద్రశేఖర్‌రావు,సిహెచ్.ఉపేందర్,షేక్ రెహనా,ఈవి.అరుణకుమారితోపాటు స్కూల్ కమిటిల సభ్యులు,గ్రామ పెద్దలు,స్థానికులు పాల్గొన్నా రు.

## విశ్రాంత ఉపాధ్యాయులు సేవా కార్యక్రమాలలో పాల్గొనాలి



మేళ్లచెరువు జూన్ 6 ప్రభాతవార్త

స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో శు క్రవారం పదవీ విరమణ పొందిన ఎస్‌జిటి ఉపాధ్యాయులు ఉస్తేల సైదిరెడ్డి సన్మానసభలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పందిళ్ల ఉపేందర్‌రెడ్డి, తీగల నరేష్ లు మాట్లాడుతూ విశ్రాంత ఉపాధ్యాయులు సేవా కార్యక్రమాలలో, దైవ కార్యక్రమాలలో పాల్గొనాలని, ఆరోగ్యంగా సం తోషంగా జీవించాలని అన్నారు. మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి రిటైర్మెంట్ బెనిఫిట్ పేపర్లను సైదిరెడ్డికి అందజేశారు. తదుపరి సైదిరెడ్డిని పూలమా లలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమాలలో పిఆర్‌టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు భాస ్కరరె డ్డి,నర్సింహారె డ్డి,కోటేశ్వరరావు,కొండారెడ్డి,నాగేశ్వరరావు,ఓరుగంటి వాసవి,నర్స య్యతోపాటు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు,సంఘాల బాధ్యులు,బంధు మిత్రులు పాల్గొన్నారు.

## జూడో వేసవి శిక్షణ శిబిరం ముగింపు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 6



మండలంలోని ఎల్లారెడ్డిగూడెం లోని శ్రీ కృష్ణవేణి హై స్కూల్ లో గత నెల రోజులుగా జిల్లా క్రీడా యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జూడో శిక్షణ శిబిరంలో విద్యార్థులు పాల్గొని జూడో టెక్నిక్స్ నేర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం ముగింపులో భాగంగా నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి పాల్గొని విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని వారి యొక్క శారీరక మానసిక ఎదుగుదలకు ఆటలు ఎంతో దోహదపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం నిర్వహించిన శ్రీకృష్ణవేణి హై స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ చెన్నయ్య గౌడ్ ని అభినందించారు. విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మట్ట చెన్నయ్య గౌడ్, ఆంజనేయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## నూతన వధువుకు ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్, జూన్ 6 ప్రభాతవార్త



పేదింటి ఆడ బిడ్డకు తమవంతు సహాయంగా అందించేందుకు చౌటుప్పల్ విశ్వకర్మ మనుమయం సంఘం సభ్యులు ముందుకు వచ్చారు. విశ్వకర్మ కుటుంబానికి చెందిన మౌనిక తల్లిదండ్రులను కోల్పోయిందని, తమవంతు సహాయంగా ఆమె వివాహన సమయంలో సమకూర్చిన రూ.25 వేల ఆర్థిక సహాయంను సంఘం అధ్యక్షులు పంతంగి మధనాచారి మౌనిక కటుంబ సభ్యులైన పగిడోజు శ్రీనివాసచారికి అందజేసి నూతన వధు వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి పగిడోజు శశిభూషణ్‌చారి, మండలోజు భిక్షమాచారి, పోలోజు మారయ్యచారి, పోలోజు నగేష్‌చారి, అనుమోజు మత్స్య గిరిచారి, బొల్లోజు విష్ణుచారి, బొల్లోజు శ్రీకాంత్‌చారి, పోలోజు వెంకటాచారి, దేవరకొండ బాలాచారి, నర్సింహాచారి, పారుపల్లి రమేష్‌చారి, కాసోజు కనకాచారి, పోలోజు సురేష్ చారి తదితరులున్నారు.

## ఘనంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు

మేళ్లచెరువు జూన్ 6 ప్రభాతవార్త



స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామిఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంక టేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, అభిషే కములు, మంగళ హారతులు, దైవ నామస్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంక పాక రాధాకృష్ణమూర్తిశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచారు ్యలు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజివెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారాచార్యులుతోపాటు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

కొండమల్లేపల్లి,6జూన్.ప్రభాతవార్త:

విద్యార్థులకు నాణ్యమైన బోధన చేసి పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్క ఉపాద్యాయుడు కృషి చేయాలని ఎంఈవో ఆర్.నాగేశ్వర్‌రావు ఉపాద్యాయులకు సూచించారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో గ్రామసభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిఈడు పిల్లలను బడిలో చేర్పించేలా గ్రామాలలో బడిబాట కార్యక్రమంద్వారా అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డాకునాయి ్క్,కెజిబివి ఎస్ఓ సరళ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపి ాద్యాయురాలు ఉదయ,సీనియర్ ఉపాద్యాయుడు మల్లేల జనార్ధన్ె ొడ్డి,కట్టెబోయిన శ్రీనివా్,బక్క శ్రీనివా స్‌చారి,శి వప్రస ాద్‌రెడ ్డి,జానునాయక్,సైదానాయక్,అశోక్,అంజయ్య, నీరజ,సరస్వతి,తదితర ఉపాద్యాయులు పాల్గొన్నాం

# ఆపదలో ఆపన్న హస్తం టీవిటీ ఫౌండేషన్

*వేములపల్లి ,జూన్ 6ప్రభాత వాస్తీనియర్*

కాంగ్రెస్ పార్టీ నాయకున్ని పరామర్శించిన దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు.వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేక జయరాజు ఇటీవల హార్ట్ స్ట్రోక్ రావడంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.సమాచారం మేరకు టీవిటీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆమనగల్లు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి బాధితుని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అధైర్యపడొద్దు కుటుంబానికి అండగా టి.వి.టీ



ఫౌండేషన్ ఉంటుందని అధినేత భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్, తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ప్రవీణ్, ఉప సర్పంచ్ కోల సైదులు, మాజీ వార్డ్ నెంబర్ పెరుమాళ్ళ రమేష్,ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు కోల పెద్ద సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్

*భువనగిరి ,జూన్ 6 ప్రభాతవార్త*

ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులను ప్రోత్సహిస్తుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆరోపించారు .శుక్రవారం ఆమె జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో తమ నేతలను అక్రమంగా అరెస్టు చేసి వలిగొండ ,రామన్నపేట, చిట్యాల తదితర పోలీస్ స్టేషన్ ల కు తరలించి అక్రమంగా



నిర్బంధించార ని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఏ ప్రభుత్వాల్లో లేని నిర్బంధాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కొనసాగుతున్నాయని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ ప్రజల మధ్యలో నిలదీస్తారోనన్న భయంతో వణుకు వణుకు పుట్టి బిఆర్ఎస్ నేతలను అక్రమంగా పోలీసులతో నిర్బంధించి జిల్లాలోని ఇతర పోలీస్ స్టేషన్లకు తరలించాలని ఆమె ఆరోపించారు

# మండలంలో ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజలు

*వీర్నపల్లి ప్రభాత వార్త:*

మండలంలోని అన్ని గ్రామాలలో ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమలు జరుగుతున్నాయని బొంగు తిరుపతి అన్నారు శుక్రవారం రోజు బంజరు గ్రామంలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమాలకు హాజరైన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొంగుతిరుపతి పేదింటి కలను సాకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారుఅర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేద ప్రజల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని తెలిపిన తిరుపతి యాదవ్,ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు దపల వారీగా ఇస్తుందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా మొదటి విడతలో మండలంలోని లాల్సింగ్ తండా గ్రామానికి రెండవ విడుతలో మండలంలోని అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగినది అన్నారు. ఈ సందర్భంగారాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు,



ప్రభుత్వ విప్,నియోజకవర్గ ఇన్చార్జ్ మహేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు ఏ ఎం సి డైరెక్టర్ పర్లపల్లి దేవయ్య,తుడుం జలందర్, లచ్చిరాం,మల్లయ్య లబ్ధిదారులు ఉన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ పొందేలా ప్రత్యేక శ్రద్ధతో బడి బాట నిర్వహించాలి

*సిరిసిల్ల బ్యూరో, జూన్ 06, ప్రభాతవార్త*

జిల్లా వ్యాప్తంగా ఈ నెల 6 నుండి 19 వరకు జరుగుతున్న బడిబాట కార్యక్రమంలో పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంపొందించడం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి బాల, బాలిక తప్పనిసరిగా పాఠశాలల్లో ఎనరోల్ అయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బడిబాట కార్యక్రమం నిర్వహణ పై కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, అంగన్వాడి ఆయా ఏఎన్ఎం వివోఏలు కలిసి ఒక టీమ్ గా ఏర్పడి ప్రతి ఇంటిని సందర్శించి పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలల్లో విద్యార్థులుగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా బాలికల ఎనరొల్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో క్వాలిఫైడ్ నూతన ఉపాధ్యాయుల ద్వారా అందిస్తున్న మెరుగైన నాణ్యమైన విద్యా బోధన, వసతులు ఉచిత పుస్తకాలు యూనిఫామ్ మధ్యాహ్న భోజనం వివిధ పోటీ పరీక్షలు జేఈఈ నీట్ ఎంట్రన్స్ పరీక్ష కోచింగ్ డిజిటల్ క్లాస్ రూమ్ తరగతులు, విశాలమైన ప్లే గ్రౌండ్ మొదలగు వివరాలు తల్లిదండ్రులకు వివరించాలని అధికారులను ఆదేశించారు పదవ తరగతి ముగిసిన తర్వాత కూడా ఇంటర్ చదివేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి మండల సూపర్వైజర్ వారి పరిధిలో గల బాలికల పై శ్రద్ధ వహిస్తూ వారు చదువు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పట్టణాలలో వార్డు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడ బాల కార్మికులు తప్పకుండా చర్యలు తీసుకోవాలని, పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలలో నమోదు కావాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పరిశ్రమలు, హోటల్స్, ఇట్టుక బట్టిలను తనిఖీ చేసి ఎవరైనా బాల కార్మికులు కనిపిస్తే వారిని వెంటనే పాఠశాలల్లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. వలస కూలీల పిల్లలు సైతం పాఠశాలలో నమోదయ్యేలా జాగ్రత్త వహించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ కూలీల కింద నమోదై జాబ్ కార్డ్ కలిగిన ప్రతి కుటుంబంలో పిల్లలు చదువుకుంటున్నారో లేదో పరిశీలించాలని, పిల్లలు చదువుకొని పక్షంలో వెంటనే వారిని ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులుగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శేషాద్రి, జిల్లా వైద్య అధికారి రజిత ,విద్యాశాఖ అధికారులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వెల్ఫేర్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోరంటాలలో బడి బాట

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

మన ఊరు మనబడి ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం శుక్రవారం గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో నిర్వహించారు.ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయ బృందం, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల దగ్గరికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తున్నట్లు ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న వారికి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎర్రం రవీందర్ రెడ్డి, ఏపిపిసి చైర్మన్లు సుమ, అనిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్ రెడ్డి, ఉపాధ్యాయులు పొన్నాల బాల్ రెడ్డి, సంధ్య, భాగ్యలక్ష్మి ్ర, ఇందిర, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు భవాని, శ్రీశైలం, మమత లత, నవ్య, జోత్స్న లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# రైతులు పంట మార్పిడి తప్పనిసరి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

ప్రతి రైతు పంట మార్పిడి తప్పని సరిగా చేపట్టాలని శాస్త్ర వేత్తలు సూచించారు. మండలములోని వల్లంపట్ల రైతు వేదికలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తల కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు పాల్గొని మాట్లాడుతూ రైతులు యూరియాను ఎక్కువ మోతాదులో వాడటం వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. అలాగే పచ్చిరొట్ట ఎరువుల గురించి వాటి వివరించారు. రైతులకు వివిధ రకాల విత్తనాలు మరియు వాటి దిగుబడి గురించి వివరించారు. కొత్త విత్తనాలు వాడడం వల్ల వారికి పెట్టుబడి తగ్గి ఆదాయం ఎక్కువగా వస్తుందన్నారు. పంట మార్పిడి తప్పకుండ చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శాస్త్ర వేత్తలు డా.కె.కనకదుర్గ, కె భవ్య శ్రీ ,వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి, ఏరియా మేనేజర్ బి. ప్రేమ్ సాయి రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారులు క్లస్టర్ రైతులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట ఎస్ ఐ గా సిరిసిల్ల అశోక్

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

ఇల్లంతకుంట మండల ఎస్ ఐ గా సిరిసిల్ల అశోక్ శుక్రవారం భాద్యతలు చేపట్టారు. గతములో పని చేసిన ఎస్ ఐ కదిరే శ్రీకాంత్ కరీంనగర్ లోని ఎల్ ఎం డి కాలనీ పోలీస్ స్టేషన్ కి బదిలీ అయ్యారు. గతములో రుద్రంగి మండలములో విధులు నిర్వహించిన సిరిసిల్ల అశోక్ ను ఇల్లంతకుంట బదిలీ చేసినట్లు జిల్లా ఎస్పీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఉపాధ్యాయుల బడిబాట ర్యాలీ

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఉపాధ్యాయుల బృందం శుక్రవారం రోజు హనుమాన్ ఆలయం నుండి గ్రామ పంచాయతీ వరకు బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఇ సందర్బంగా వారు మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం, అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజలకు అవగాహనా కల్పస్తూ ప్రతి ఒక్కరు పాఠశాలల అభివృద్ధికి బలోపేతం చేయడానికి మండల ప్రజలు తోడ్పాడాలని కోరారు

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు సాకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పత్తికుంట పల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. మంజూరి ఐన ప్రతి పేద వాడు త్వరలో ఇల్లు నిర్మిస్తే విడతల వారీగా ప్రభుత్వం నిధులు తమ ఖాతా ల్లోజమ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపిడివో, మాజీ ఎంపిపి ఐలయ్య యాదవ్, హౌజింగ్ ఏఈ శ్రీజ, కార్యదర్శి సాయిసుధ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోడ తిరుపతి రెడ్డి, జుట్టు నగేష్, ఎగుర్ల కనుకయ్య, అలువాల పద్మయ్య, బోడ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ అంగన్వాడి కేంద్రాలుగా తీర్చిదిద్దాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట*

)ప్రాజెక్ట్ కి ఒక్క మోడల్ అంగన్వాడీ కేంద్రం తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నందు జరిగిన సమావేశంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 6 ప్రాజెక్ట్ లు ఉన్నాయి అని ప్రాజెక్ట్ కి ఒక్క అంగన్వాడీ కేంద్రాన్ని ప్రైవేట్ ప్లే పాఠశాలలకి దీటుగా అంగన్వాడీ కేంద్రాలు తీర్చేదిద్దేంకు ఒక్కొక్క సెంటర్ కి 2 లక్షల చొప్పున మొత్తం 12 లక్షలు రూపాయలు మంజూరు చేయటం జరుగుతుందని వీటిని పంచాయతీ రాజ్ ఇంజనీర్ల ద్వారా అంచనా విలువలు తయారుచేపించుకొని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు చేపట్టాలని సూచించారు. వీటితో పాటు అంగన్వాడీ సెంటర్లకి త్రాగునీరు, టాయిలెట్స్, ఎలక్ట్రిసిటి లాంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వేసవి సెలవులు అనంతరం అంగన్వాడీ కేంద్రాలలో పరసరాలు, టాయిలెట్స్ పరిశుభ్రం చేపించాలని, అన్నారు. టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ లకి ఏమైనా మరమ్మత్తులు ఉంటే ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీర్ అధికారులతో చేపించాలనిసూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో రేషన్ పరిశీలించుకోవాలని తెలిపారు. బడిబాట కార్యక్రమం తోపాటు అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులు ప్రీ స్కూల్ లో చేరేలా ప్రచారం చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్న పిల్లలని భయ పెట్టకుండా క్రమశిక్షణ, పెద్దలని గౌరవించటం, ఆటపాటలతో కూడిన విద్యను ప్రణాళికలో భాగంగా భోదించాలని సూచించారు. మంచి ఆక్టివిటీస్ చేసిన టీచర్లకి జిల్లాలో ముగ్గురికి ప్రశంస పత్రం తో పాటు, బహుమతి ఇస్తామని తెలిపారు. నిర్మాణం పూర్తి అయినా అంగన్వాడీ కేంద్రాలను పంచాయతీ రాజ్ ఇంజనీర్ అధికారులు నుండి స్వాధీనం చేసుకొని త్వరగా ప్రారంభించి అందుబాటులోకి తీయనుకోనిరావాలని సూచించారు. ఇంటి స్థలం ఉన్న



ట్రాన్స్ జెండర్స్ లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని అలాంటి వారిని గుర్తించాలని అధికారులకి సూచించారు. ట్రాన్స్ జెండర్స్ కొరకు సూర్యాపేట పట్టణంలో టైలరింగ్ సెంటర్ ఏర్పాటు చేయటం జరిగిందని దాని ద్వారా ఆర్థిక లబ్ధి పొందుతున్నారని తెలిపారు. వృద్ధా ఆశ్రమం, చిల్డ్రన్ హోమ్, స ఖి సెంటర్ లలో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పది మంది ఉద్యోగులు ఉంటే అంతర్గత విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని దానికి సంబంధించి అన్ని కార్యలయాలకి సర్క్యులర్ జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి డబ్ల్యూ ఓ నరసింహారావు, సి డి పి ఓ లు రూప, శ్రీవాణి, శ్రీజ, పారిజాత, నిర్మల, కిరణ్మయి, సూపర్ వైజర్లు చంద్రిక, అరుణ, సునీత, డి సి పి ఓ రవి, మహిళా సాధికారత కో ఆర్డినేటర్ చైతన్య, సఖి ఇంచార్జి హేమలత, ఎఫ్ ఆర్ ఓ వినోద్, పోషణ్ అబ్యాన్ కో ఆర్డినేటర్ కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం పంచాయతీరాజ్, రోడ్ల భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారుల తో డి ఎం ఎఫ్ టి వివిధ గ్రాట్ల అబివృద్ధి పనుల పురోగతి పై చర్చించి త్వరితగతిన పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివి అప్పారావు, సీతరామయ్య, కె. రామచంద్రా రెడ్డి, ఈఈ వెంకటయ్య, ఈఈ మాధవి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలంతా ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

*మేళ్లచెరువు జూన్ 6 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల సారథ్యంలో బడిబాట, ర్యాలీ నిర్వహించారు. తదుపరి గ్రా మ పంచాయితీ కార్యాలయ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో ఎంఈవో కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా అంగన్వాడీ కేంద్రా లను, ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ విద్యాశాఖ రాయితీలను, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మూడు సంవత్సరాల చిన్నారులను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని, పోషక ఆహారములు, ఆటలతో కూడిన విద్య, ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఆహారం అందిస్తున్నామని అన్నారు. 5 సంవత్సరాలు నిండి న పిల్లలను స్థానిక ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని, ప్రాథమిక పాఠశాలలో విదా ్యబోధన పూర్తి కాగానే వెంటనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించాల ని పిలుపునిచ్చారు. విద్యార్థులందరికీ విద్యావంతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యాబోధన చేస్తున్నామని, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, మధ్యా హ్న భోజనం, ఏకరూప దుస్తులు అందిస్తున్నామని, అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని వివరించారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఒక్క



రూపాయి కూ డా ఖర్చు లేకుండా మన మేళ్లచెరువు ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుండి 10వ తరగతి వరకు చదువుకునే అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వం, విద్యాశాఖ కల్పిస్తున్న రాయితీలను, సౌకర్యాలను గ్రామ ప్రజలంతా ఉపయోగించుకోవాలని కోరారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచా ్చరు. ఈ కార్యక్రమాలలో ఎం పివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగనా ్వడి కేంద్రాల టీచర్లు, సమభాన సంఘాల మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను బడులకు పంపాలి

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 6*

బడి ఈడు పిల్లలను బడులకు పంపాలని, ప్రభుత్వ పాఠశాలల బోలపేతానికి కృషి చేయాలని నార్కట్‌పల్లి ఎస్సై డి.క్రాంతి కుమార్, గ్రామ పంచాయిత కార్యదర్శి సుభాన్, మాజి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు తదితర నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా నార్కట్‌పల్లి గ్రామ పంచాయితీ ఆవరణలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాల పెంపుకోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. రాములు వివరించారు. సుశిక్షితులైన అనుభవజ్ఞులైప ఉపాధ్యాయులు, క్రమశిక్షణ, అధునాతన సాంకేతిక విద్యకు ఐఐటి ఫౌండేషన్ వంటి సౌకర్యాలను పాఠశాలలో కల్పిస్తున్నందున గ్రామ ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్నించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని స్థానిక నాయకులు ప్రజలకు అవగాహన కల్పించారు. మన ఊరు మన బడి అన్న నినాదంతో ప్రైవేటు పాఠశాలల్లో వేల కొద్ది ఫీజులు కట్టి ఆర్థిక భారం మోయడం కన్నా నాణ్యమైన ఉచిత విద్యను పొందడానికి తల్లిదండ్రులతో మార్పు రావాలని కోరారు. ఐఐటి బాసర వంటి పేరు పొందిన విద్యాలయాల్లో కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులకే అవకాశం ఉన్నదని, అంతే కాకుండా అనేక ఉద్యోగాల కేటాయింపులో కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులకే ప్రాధాన్యతనిస్తారని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. నార్కట్‌పల్లి పాఠశాలలో రోబోటిక్స్, స్పోకెన్ ఇంగ్లిష్, కంప్యూటర్ విద్య, జ్ఞానవర్ధక పుస్తకాలతో లైబ్రరి నిర్వహణ, విహార, విజ్ఞన యాత్రలు, విశాలమైన ఆటస్థలం, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచిత యునిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బాల సభ, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ బోర్డులతో డిజిటల్ విద్య వంటి సతుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం బడి బాట ప్రతిజ్ఞ చేయించి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు, అంగన్ వాడి, ఆశా కార్యకర్తలు ,విద్యార్థుల తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్తలు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత అంబులెన్స్ సేవలను ప్రారంభించిన సినీ హీరో మంచు విష్ణు

*దేవరకొండ, జూన్ 06, (ప్రభాతవార్త:*



క్రైస్తవ జన సమితి ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రజల సౌకర్యార్థం ఉచిత అంబులెన్స్ సేవలను సినీ హీరో, మా అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు ముఖ్య అతిథిగా హాజరై పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయ సమయంలో ప్రాణాన్ని నిలబెట్టడానికి అంబులెన్స్ ల సేవలు ఎంతో విలువైనవని చెప్పారు. కుల మతాలకు అతీతంగా పేద ప్రజల వైద్య అవసరాల నిమిత్తం కొరకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు నుండి అంబులెన్స్ ఉచితంగా అందరికీ అందుబాటులో ఉంటుందని, ప్రతి ఒక్కరు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంబులెన్స్ కాంటాక్ట్ నెంబర్ 7780699070 కు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ జన సమితి సభ్యులు తదితరులు ఉన్నారు.

# మా సమస్యలు తీర్చండి అంటూ ముందుకు వస్తున్న ప్రజలు

## రెవెన్యూ సదస్సులకు విశేష స్పందన

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 6*





గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. అంతకుముందు తమ గ్రామాలలో ఉన్న సమస్యలను విన్నవించుకోడానికి తహశిల్దార్ కార్యాలయానికి తిరగాల్సి వచ్చేది కానీ ఇప్పుడు అధికారులే తమ సమస్యలను తెలుసుకోడానికి గ్రామాలకు రావడం హర్షణీయమని ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేస్తున్నారు. అంతే కాదు ఇవి మా సమస్యలు వీటిని తీర్చండి అంటూ దరఖాస్తులను కూడా అందజేస్తున్నారు. కార్యక్రమం పట్ల ప్రజల నుండి వస్తున్న స్పందనకు అధికారులు కూడా మరింత ఉత్సాహంగా ఎండ తీవ్రతను కూడా లెక్క చేయకుండా పరిశమిస్తున్నారు. శుక్రవారం మండలంలోని ఔరవాణి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలపై అధికారులకు వివరించారు. సదస్సులో మొత్తం 84 దరఖాస్తులు వచ్చాయని సదస్సుకు అధ్యక్షత వహించిన జిల్లా ఆర్డిఓ వై అశోక్ రెడ్డి తెలిపారు. ఈ సదస్సులను ప్రజలు సద్వినియోగపరుచుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్ వెంకటేశ్వర్ రావ్, తహసిల్దార్ ,కె.వి తరుణ్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, బి. శ్రీనివాస్ మండల సర్వేయర్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. నెమ్మానిలోనెమ్మాని గ్రామం లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మొత్తం 33 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో ఆర్ రామకృష్ణ, నాయబ్ తహసిల్దార్ ,ఏ భవాని, అదనపు రెవెన్యూ ఇన్స్పెక్టర్ , జె వెంకటయ్య జూనియర్ సహాయకులు కార్యాలయం సిబ్బంది ,గ్రామస్థులు ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.